# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి




16లో

ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ

మొదటి ఫేజ్‌లో జిల్లాలో నాలుగు మండలాల్లోని గ్రామపంచాయితీలకు ఎన్నికలు

నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు

ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహిస్తాం

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 27 నవంబర్ 2025 16 పేజీలు


## మొదటి విడత నామినేషన్లు

# షురూ..




- 4 మండలాల్లో 82 పంచాయితీలు, 712 వార్డులు
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం
- పదవులను కైవసం చేసుకునేలా పార్టీల వ్యూహాలు

గ్రామ పంచాయితీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభంకానుంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే గ్రామాల్లో రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కింది.



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

**నామినేషన్ల ప్రారంభం :** నేటి నుంచి 29 వరకు **పరిశీలన :** నవంబర్ 30 **నామినేషన్ల ఉప సంహరణ** డిసెంబర్ 3 **అభ్యర్థుల జాబితా విడుదల :** డిసెంబర్ 3 **పోలింగ్ తేది :** డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు **కౌంటింగ్ :** మద్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంబించి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారు.

2లో



రిజర్వేషన్ల ఖరారు కాగానే పోటీ చేయలనుకున్నా ఆశవాహులు గెలుపు కోసం మద్దతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు విడతలుగా పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో బాగంగా మొదట విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభంకానుంది. దీంతో జిల్లా పరిధిలోని నాలుగు మండలాలైన గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి మండలాల్లో రాజకీయ సందడి పెరిగిపోయింది.

# బీజాపుర్‌లో భారీ సరెండర్

## ఎస్పీ సమక్షంలో 41 మంది లొంగుబాటు.. వీరిపై 1.19 కోట్ల రివార్డు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమాని ఎదురుదెబ్బలు తగులుతు న్నాయి. మావోయిస్టు అగ్రనేతలు నంబాల కేశవరావు హిడ్మా మరి కొందరు కేంద్రకమిటి సభ్యుల మరణం అదే క్రమంలో మరికొందరి అగ్రనేతల లొంగుబాట్లతో నిస్తేజంలో ఉన్న దళ సభ్యులు ఏరియా కమిటి సభ్యులు లొంగుబాటుకు సిద్దం అయ్యారు. ఈ క్రమంలో బీజాపూర్ జిల్లా ఎస్పి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంహిపొయారు.

వివరాలు 2లో...



# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



16లో

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ నవంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పనలతో కలసి ఆర్డీఓలు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.




# బీజాపుర్‌లో భారీ సరెండర్

**ఎస్పీ సమక్షంలో 41 మంది లొంగుబాటు వీరిపై 1.19 కోట్ల రివార్డు**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమాని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు అగ్రనేతలు సంబాల కేశవరావు హిడ్మా మరి కొందరు కేంద్రకమిటీ సభ్యుల మరణం అదే క్రమంలో మరికొందరి అగ్రనేతల లొంగుబాట్లతో నిస్తేజంలో ఉన్న దళ సభ్యులు ఏరియా కమిటి సభ్యులు లొంగుబాటుకు సిద్ధం అయ్యారు.ఈ క్రమంలో బీజాపూర్ జిల్లా ఎస్పి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంహిపోయారు.లొంగిపోయిన వారిపై 1.19కోట్ల రివార్డ్ ఉన్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ నిర్మూలన మరియు పునరావాస విధానం పథకంపై సానుకూల ఫలితాలు వస్తున్నాయని మరోసారి స్పష్టంగా కనిపించాయని ఎస్పీ అన్నారు. లొంగిపోయిన వారిలో 12 మంది మహిళలు ఉన్నారని బెటాలియన్ నంబర్ 1 వివిధ ఏరియా కమిటీల సభ్యులు ప్లాటూన్ కంపెనీ మిలీషియా కమిటి సభ్యులు ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం సౌత్ సబ్ జోనల్ బ్యూరో నుండి 39 మంది మావోయిస్టులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటి ధమ్తారి గరియాబంద్ నొవాపాడ డివిజన్ సభ్యులు ఉన్నారు.పునరావాసం భద్రత మరియు సంభాషణ ఆధారిత విధానం నియ్యద్ నెల్లా నార్ పథకం కార్యకర్తలను లొంగిపోవడానికి మూలకారణం అని జనవరి 2025 నుండి రాష్ట్రంలో నక్సలైట్ సంఘటనలలో పాల్గొన్న 528 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా 560 మంది లొంగిపోయారు.ఇదే సమయంలో వివిధ ఎన్‌కౌంటర్లలో 144 మంది మావోయిస్టులు మరణించారు. జనవరి 2024 నుండి ఇప్పటి వరకు 790 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసారని 1,031 మందిని అరెస్టు చేసామని 202 మంది ఎన్‌కౌంటర్లలో మరణించినట్లు వెల్లడించారు. లొంగిపోయిన ఒక్కొక్కరికి 50 వేల రూపాయల తక్షణ సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సిఆర్ పిఎఫ్ ఉన్నతాధికారులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుక్మాలో నక్సల్స్ డంప్ లభ్యం

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పాలగూడ క్యాంపు సమీపంలో ని అటవి ప్రాంతంలో మావోయిస్టులు భద్ర పరిచిన భారీ మొత్తంలో ఉన్న ఆయుధాలను ఇతర మందుగుండి సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సెర్చ్ ఆపరేషన్ కు వచ్చే భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని అటవి ప్రాంతంలోని కొండపై వీటిని భద్రపరిచారని విశ్వసనీయ సమాచారం మేరకు సిఆర్పిఎఫ్ 150 బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అజయ్ కుమార్ నేతృత్వంలో క్యాట్ కోయ్ 150బిఎన్ బెటాలియన్ సభ్యులు సంయుక్తంగా ఆపరేషన్ లో పాల్గొన్నారు. భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న వాటిలో సింగిల్ షాట్ రైఫిల్ ( ఓవర్ ముజిల్ లోడింగ్)35 జెలిటన్ స్టిక్స్ 7బిజిఎల్ హెడ్స్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు నక్సల్స్ సామాగ్రి సాహిత్యం పుస్తకం నలభై మీటర్ల ఫ్లెక్సీ బల్ వైర్ ఇతర సామాగ్రి ఉన్నాయి.



## నేటి నుంచి మొదటి విడత నామినేషన్ల స్వీకరణ..

– జిల్లాలో ఐదు మండలాల్లో 85 పంచాయితీలు, 748 వార్డులకు

– గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం

– సర్పంచ్ పదవులను కైవసం చేసుకునేలా పార్టీల వ్యూహాలు

v¡ ƒ ' »¢ˆ¤%h, §» <` „¤ ƒ… /˜'¡ Lx >"'x ¥ u¤ : గ్రామ పంచాయితీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంబం కానుంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే గ్రామాల్లో రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ల ఖరారు కాగానే పోటీ చేయలనుకున్నా ఆశవాహులు గెలుపు కోసం మద్దతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు విడతలుగా పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదట విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గురువారం నుంచి ప్రారంబం కానుంది. దీంతో జిల్లా పరిధిలోని నాలుగు మండలాలైన గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి మండలాల్లో రాజకీయ సందడి పెరిగిపోయింది. గణపురం మండలంలో 17గ్రామ పంచాయితీలు,158 వారుడలు, రేగొండ 23 పంచాయితీలు,214 వార్డులు, మొగుళ్లపల్లి 26 పంచాయితీలు,212 వార్డులు, గోరికొత్తపల్లి 16 పంచాయితీలు, 128 వార్డుల స్థానాలకు నామినేషన్లు వేయడానికి ఆశవాహులు సిద్దమవుతున్నారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 27 నుంచి 29 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 3న ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు జరుగనుంది. ఆ తరువాత మద్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంబించి గెలిచిన అభ్యర్థులను ప్రకటిస్తారు. మొత్తం జిల్లాలో 248 గ్రామ పంచాయితీలుండగా 2102 వార్డులున్నాయి. జిల్లాలో మొత్తం 3 లక్షల 2 వేల 147 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1 లక్ష 47 వేల 388 మంది పురుషులు, 1 లక్ష 54 వేల 744 మంది మహిళలు ఉన్నారు. 303 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మొదలవుతుండడంతో గ్రామాల్లో ఆశవాహులు తమ మద్దతుదారులు, కుల సంఘాల నాయకులతో చర్చలు జరుపుతున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల నేతలు పంచాయితీ ఎన్నికల్లో తమకు సంబందించిన అభ్యర్థులను గెలిపించుకు నేందుకు పావులు కదుపుతు న్నారు. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే ఎన్నికల కోడ్ అమ లులోకి వచ్చింది. ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. గ్రామాల్లో మొదటి విడత సమయం దగ్గరలోనే ఉండడంతో ఆయా గ్రామాల్లో బరిలో ఉండాలనుకున్న అభ్యర్థులు గెలుపు ఓటములు బేరీజు వేసుకుంటుండడంతో రాజకీయ వాతవరణం వేడెక్కింది.

## హాఫ్ మారథాన్ విజేతలకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :



ఉద్యోగులు శారీరక, మానసిక ధృడత్వం పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ నగరంలో కాళోజీ కళాక్షేత్రం నుంచి తిరిగి కాళోజీ కళాక్షేత్రం వరకు, త్రినగరి క్రైడాయి ఆధ్వర్యం లో నిర్వహించిన వరంగల్ ట్రై సిటీ హాఫ్ మరథాన్‌లో పాల్గొని విజేతలుగా ని లి చి న్ కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగులు డాక్టర్ ఆర్.మేఘనారావు, చిర్రా ప్రవీణ్ కుమార్, పుంపు డ్రైవర్ సాంబశివుడు, డాక్టర్ బండివేణు, చింతల నరేష్‌ను అభినందించారు.

## దేశంలో రాజ్యాంగమే సుప్రీం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం సెమినార్ హాల్లో రాజనీతి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ గాదె సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రసంగిస్తూ ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్, డాక్టర్ గద్దం కృష్ణ, డాక్టర్ వి సత్యనారాయణ, డాక్టర్ వి. నాగరాజు,డాక్టర్ ఎ.కుమార్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

– రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి...:

ప్రజాస్వామ్యం విజయవంతంగా కొనసాగాలంటే రాజ్యము, ప్రజలు, న్యాయవ్యవస్థ మీడియా పారదర్శకంగా వ్యవహరిస్తే రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించిన వారమవుతామని కేయూ న్యాయ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ విజయచంద్ర అన్నారు. యూనివర్సిటీ మహిళా కళాశాల లో రాజనీతి శాస్త్ర విభాగ ఇన్చార్జి డాక్టర్ లలిత కుమారి అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ చంద్ర మాట్లాడుతూ దేశంలో రాజకీ యమార్పులు వచ్చిన, ప్రభుత్వాలు మారిన దేశ వ్యవస్థ సాఫీగా పని చేయడానికి మన భారత రాజ్యాంగం ఇచ్చిన స్థిరమైన వ్యవస్థ కారణమని అన్నారు. యూనివర్సిటీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్ సౌజన్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడమే కాక విధులను కూడా పాటించినప్పుడే రాజ్యాంగం స్ఫూర్తి కొనసాగుతుందని అని తెలిపారు. సీనియర్ అడ్వకేట్ వీరభద్రరావు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాధ్యులు ఏం కవిత, డాక్టర్ లలిత కుమారి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు,మహిళా కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ట్స్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను నాలుగవ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సిసి యూనిట్, స్కూల్ ఆఫ్ మానేజ్మెంట్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సిసి కాడేట్స్ విద్యార్థులు అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతీఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రహమాన్, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్, డాక్టర్ ఏ.సురేష్, డాక్టర్ కె.సోమశేఖర్, డాక్టర్ ఎ.రమేష్ డాక్టర్ ఎమ్.గిరిప్రసాద్ పాల్గొన్నారు.



## పుస్తకావిష్కరణ..

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా అనుబంధ కాలేజీ, విద్యాసాగర్ కాలేజ్ ఫర్ విమెన్‌కు చెందిన అధ్యాపకురాలు డాక్టర్ ప్రదీప్త ముఖర్జీ సంపాదకత్వంలో వెలువడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, డీన్ ఆచార్య బి.సురేష్‌లాల్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.మేఘనా రావు, గ్రంథకర్త డాక్టర్ ప్రదీప్త ముఖర్జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తకంలో తమ ఆర్టికల్స్ ప్రచురితమైనందుకు ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.మేఘనా రావును వైస్ ఛాన్సలర్ అభినందించారు.

# రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

*నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల సెంటర్లో రాస్తారోకో చేసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసహరించుకోవాలని జిల్లా రైసంగం ఉపాధ్యక్షులు కడియాల వీరాచారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 29 లేబర్ కోడెలను ఉన్నటువంటి వాటిని తగ్గించి నాలుగు లేబర్ కోడలుగా చేయడం వల్ల అన్ని కార్మికుల పైన వారి వారి హక్కులను కాలరాసే విధంగా భవిష్యత్తులో ఉంటాయని తెలిపారు. సామాన్య కూలి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగి వరకు రోజుకు ఎనిమిది గంటలు చేయవలసినటువంటి పని దినాలను 10 గంటలకు పొడిగించి శారీరకంగా శ్రమదోపిడితోపాటు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీసే విధంగా ఈ లేబర్ కోడలు తీసుకొచ్చారు. ఈ పరిస్థితి ఇప్పుడు కనపడకపోయినా రాను రాను భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉంటదని గుర్తు చేశారు. బిల్డింగ్ వర్కర్ల ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుని ప్రమాదవశాత్తు వారి ప్రాణానికి ఏదన్న జరిగితే వికలాంగులుగా మారితే లక్షలాది రూపాయలు ఆ కుటుంబానికి అందించేటువంటి పరిస్థితి ఉండేది కంపెనీలలో వారికి సరియైన వేతనం లేకపోవడం వల్ల సంఘంగా ఏర్పడి యజమాన్యం పైన వారి జీవితాల గురించి గానీ బోనస్ గురించి గానీ అడిగే అటువంటి పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు యజమాన్యాలకే అన్ని హక్కులు ఇచ్చి అడగడానికి కూడా అవకాశం లేకుండా నాలుగు లేబర్ కూడా తీసుకురావడం జరిగింది. దీన్ని కార్మిక వర్గం మొత్తం వ్యతిరేకించి రద్దు చేసే అంతవరకు పోరాడాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో చేసే అటువంటి చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తూ కార్మిక వర్గానికి రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తున్నదని తెలిపారు. 8 గంటల నుండి 10 గంటల వరకు కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన జీవోను తక్షణమే అమలు చేసి అటువంటి పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వము తీసుకోవడం చాలా తీవ్రమైనటువంటి నష్టమని కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి చెప్పు చేతల్లోకి తీసుకెళ్లే విధంగా చేయడం చాలా దారుణం అని అన్నారు. రైతులకు పంటలకు సరిపడా యూరియా అందించక కేంద్రం మీద రాష్ట్రము రాష్ట్ర మీద కేంద్రము ఒకరి పైన ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతాంగానికి రావలసినటువంటి యూరియాను ఇవ్వకుండా తీవ్ర నష్టం చేశారు. దీనికి రైతు పండించిన పంట దిగుబడి రాక వచ్చిన పంటను అమ్మటానికి మార్కెట్ కు వెళితే వివిధ ఆశలతోటి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారి ధాన్యము ఫేమస్ శాతం పేరుతోటి 14 17శాతం ఉండాలని చెప్పడం చాలా దారుణం పత్తి పంట తీసుకెళ్లితే సిసిఐ రైతు దగ్గర ఏడు క్వింటాలు మాత్రమే తీసుకుంటాము ఎక్కువ పండించిన గాని తీసుకోమనేటువంటి నిబంధనలు పెట్టి ఇబ్బందులు గురి చేయడము చాలా దారుణం అని అన్నారు. వరి పంటకు రైతులు నష్టపోయిన దానిని దృష్టిలో పెట్టుకొని మ్యాచ్రు 22 ఉన్నా గాని తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుకు పండిన పత్తిని మొత్తం కూడా ఆంక్షలు పెట్టకుండా గిట్టుబాటు ధర చెల్లించి తీసుకోవాలని డిమాండ్ చేశారు హమాలి వర్కర్లకు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్లకు మిడ్ డే మీల్స్ వాళ్ళకి ప్రభుత్వ పరంగా ఇచ్చేటువంటి కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిడ్ డే మీల్స్ మహిళా కార్మికులకు గత ఆరు నెలల పైన నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అప్పులు చేసి తీసుకొచ్చి సరుకులు తెచ్చి విద్యార్థులకు వడ్డించి చేసినందుకు ఇంతవరకు వారికి వేతనాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఈ యొక్క సమస్యను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము జిల్లా కలెక్టర్లు ఆలోచించి వారికి రావలసిన పూర్తి బిల్లులను విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలలో గ్రామీణ ప్రాంతాలలో 508 సంవత్సరాలు దాటిన వయసు వారందరికీ పెన్షన్ సౌకర్యం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా అమలు చేయకుండానే మళ్లీ గ్రామపంచాయతీ ఎన్నికల వరకు రావడం ఈ ఎన్నికల్లో తాత్కాలికినటువంటి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యము సేకరించిన రైతులకు గిట్టుబాటుతో ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను వెంటనే రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యాసంగి పంటకు సరిపడా యూరియాను అందించి ఎరువుల దుకాణంలో దిగుమతి చేసి రైతులకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ల నాయకులు ఖ్యాతం మొగిలి భయ కుమార్, హంస బాబు రెడ్డి సుధాకర్, బండి సారయ్య రైతు సంఘం నుండి బొడిగ సమ్మయ్య, బయ్య రమేష్, ఇస్లావత్ నెహ్రూజీ, గాదర్ల మల్లయ్య, బండి బంగారి, అనుముల భాస్కర్, అల్లేరాజు సంపత్ రెడ్డి, సుమారు 20 మంది వరకు పాల్గొని జయప్రదం చేశారు.




## మోడీ పాలనకు వ్యతిరేకంగా యువత ముందుకు రావాలి

### -చింతకింది కుమారస్వామి

*నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

రాజ్యాంగం ద్వారా ఎన్నిక కాబడి రాజ్యాంగం మీదా ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యాంగానికే ద్రోహం చేస్తూ, పరోక్షంగా మనువాద కార్పొరేట్ రాజ్యాంగం అమలుకు ప్రయత్నాలు చేస్తున్నారనీ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అన్నారు. 76 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిపిఐ కడియాల క్రాంతి కుమార్ బీసీ హక్కుల సాధన సమితి, చీకటి ప్రకాష్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక నాయకులు బట్టుసాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, రాపాల లక్షి     మ్నారాయణల బొట్ల మొగిళితో కలిసి మండల కేంద్రమైన నల్లబెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో మనుగొండ సూర్య పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర రాజ్యంగా రూపొందించుకొన్న రాజ్యాంగం ప్రకారం పాలకులు తమ పాలన కొనసాగించాల్సింది పోయి, ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. మతాతీత రాజ్యాంగం ప్రకారం పాలకులు ఏ మతాచారా కార్యక్రమాల్లో పాల్గొనకూడదన్నారు. అలాంటిది కుంభమేళాల నుంచి రాజ్యాంగ దినోత్సవం ముందు రోజు ఒక మతానికి చెందిన ధ్వజస్థంభం ప్రతిష్ఠణలో పాల్గొనడం, జాతి సంపదైన ప్రభుత్వ రంగాలను, ప్రకృతి వనరులను అగ్రవర్ణాల స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తూ, మళ్ళీ కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చినందున 16 లక్షల కోట్ల ప్రజాధనాన్ని సబ్సిడీలు ఇవ్వడాన్ని బట్టి మోడీ ప్రభుత్వానికి రాజ్యాంగం మీదా దాని మౌలిక సూత్రాల మీదా ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ దోపిడిని ప్రశ్నించే శక్తులైన మావోయిస్టులతో పాటు, వామపక్షాలు, మేధావులు, మీడియా గొంతునొక్కేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా బీసీలకు వ్యతిరేకంగా, లేని ఉద్యోగాలకు వర్గీకరణ చేసి ఎస్సీలను మోసం చేస్తున్నారన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో గిరిజన, అటవీ ఆదివాసుల హక్కులను హరించివేస్తూ, నరమేధానికి తెగబడ్డారన్నారు. రాబోయే జనరల్ ఎన్నికలలోపే దేశవ్యాప్తంగా కులజనగణన చేసి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో, విద్యా, ఉద్యోగ, చట్టసబలలోనూ జనాభా లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కొత్తపెల్లి అశోక్, పప్పు రేణు కుమార్, కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.







## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు..

### చెంజర్లలో రాజేష్ గౌడ్ విగ్రహం ఏర్పాటు..

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్..

*మానకొండూరు, ప్రభాతవార్త:*

అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు అన్నారు. బుధవారం చెంజర్ల గ్రామంలో తెలంగాణ అమరవీరుడు సుధాగోని రాజేష్ గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్ మ్ణరావు , రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుడైన రాజేష్ గౌడ్ త్యాగ ఫలితాన్ని రాష్ట్ర ప్రజలు మరువలేరన్నారు. మృతి చెందిన రాజేశం గౌడ్ తల్లిదండ్రులు నిర్మల వీరస్వామి గౌడ్ గొప్పవారని కొనియాడారు. తెలంగాణ అమరవీరుడు సుధ గోని రాజేష్ గౌడ్ విగ్రహాన్ని చెంజర్ల గ్రామంలో గతంలో ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా విగ్రహాన్ని తొలగించి మళ్లీ నూతన విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ బొల్ల మురళి, జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి గోపగాని నవీన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గడ్డి రేణుక గణేష్, చంద్రమౌళి, గోపాల్ రెడ్డి, నెల్లి మురళి, రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

### ఎంఈఓ మధుసూదనాచారి..

### పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడాలు..

*మానకొండూర్ ,ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మానకొండూరు మండల విద్యాధికారి మధుసూదనాచారి అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలను కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, ఫుట్ బాల్, అథ్లెట్స్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మధుసూదనా చారి పాల్గొని క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వవైభవం తీసుకురావాలి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

చారిత్రాత్మక కట్టడంగా ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారంకరీంనగర్ లోని ప్రభుత్వ పురాతన పాఠశాలలో ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియం ఆధునీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకైక సైన్స్ మ్యూజియం కరీంనగర్లో ఉండడంతో ఈ మ్యూజియం అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి పెట్టారు. భవనం ఆధునీకరణతో పాటు విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం అందించే పరికరాలను ఏర్పాటు చేసే పనులు చేపట్టారు. ఈ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురాతన కట్టడమైన సైన్స్ మ్యూజియం భవనానికి పూర్వరూపం రావాలని అన్నారు. మ్యూజియంలోని అన్ని గదులను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆవరణలో అందమైన మొక్కలతో ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంకు కావలసిన పరికరాలను త్వరితగతిన తప్పించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాల ప్రదర్శన కోసం వేరువేరుగా గదులను కేటాయించాలన్నారు. 15 రోజుల్లోగా మ్యూజియం ఆధునీకరణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు...




# తేనేటీగల పెంపకంపై శిక్షణ విజయవంతం

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త

ఆయిల్ సీడ్ మిషన్‌లో సమగ్ర శాస్త్రీయ తేనెటీగల పెంపకం ద్వారా తేనె ఉత్పత్తితో పాటు నూనె గింజల ఉత్పాదకతను పెంచడం అనే అంశంపై తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో 7 రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది .హైదరాబాద్‌లోని జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపిహెచ్ఎం) ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ 3వ బ్యాచ్ శిక్షణ నవంబర్ 20, 2025 నుండి నవంబర్ 26, 2025 వరకు జరిగింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలోని జాతీయ తేనెటీగల బోర్డు (ఎన్‌బిబి) స్పాన్సర్ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 25 మంది ఎఫ్‌పిఓ (రైతు ఉత్పత్తిదారుల సంస్థ) రైతులు/తేనెటీగల పెంపకందారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఎన్ఐపిహెచ్ఎం అధ్యాపకులు, శ్రీ నేచురల్ హనీ (కరీంనగర్) వ్యవస్థాపకురాలు తాళ్ళపెల్లి సంజనరఘుతో పాటు వివిధ ప్రైవేట్ సంస్థల నిపుణులు కోర్సు కంటెంట్‌పై ఉపన్యాసాలు అందించారు. ఈ శిక్షణలో తేనెటీగల వర్గీకరణ, తేనెటీగ పెట్టె, ఉపకరణాల గుర్తింపు, కాలనీ నిర్వహణ, కాలానుగుణ నిర్వహణ, తేనె సంగ్రహణ, వ్యాధి, తెగుళ్ల నిర్వహణ వంటి అంశాలపై సైద్ధాంతిక, ఆచరణాత్మక శిక్షణ అందించబడింది. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రారంభోత్సవ సమావేశానికి విచ్చేసి ప్రసంగించారు. శిక్షణలో భాగంగా, పాల్గొనేవారికి మహముత్తారం మండలం మహబూబ్‌పల్లి గ్రామంలో తేనెటీగల



పెంపకానికి అనువైన ప్రదేశాలు, పంటల ఎంపికపై ప్రత్యక్ష అనుభవం కల్పించారు. డాక్టర్ పి శక్తివేల్ (అసిస్టెంట్ సైంటిఫిక్ ఆఫీసర్ మరియు కోర్సు కోఆర్డినేటర్), డాక్టర్ పైలా జ్యోతి (అసిస్టెంట్ డైరెక్టర్, అసిస్టెంట్ కోర్సు కో-ఆర్డినేటర్) శ్రీ నేచురల్ హనీ (కరీంనగర్) సంజనతో సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ నూనె గింజల సాగులో తేనెటీగల పెంపకాన్ని అనుసంధానించడం ద్వారా ఉత్పాదకతను, ఆదాయాన్ని పెంచడానికి దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యతో పాటు మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, బొమ్మ భాస్కర్ రెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, బొక్కల పోచిరెడ్డి, గంట అంకయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రిజర్వేషన్‌లలో బీసీలకు అన్యాయం

**-బిఆర్ఎస్ మండల నాయకులు గాజుల విక్రమ్**

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 17% తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బీసీ ప్రజానీకానికి తీవ్రమైన మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాజుల విక్రమ్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. కాటారం మండలంలోని ఉన్న 24 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను కేవలం 2 స్థానాలు మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు. కులగణన పేరుతో వందల కోట్ల రూపాయలు దేనికి ఉపయోగపడి ఖర్చు చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారత పరిపాలన వ్యవస్థకు రాజ్యాంగం దిక్సూచి

**-జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి టి.హరిసింగ్**

**-గిరిజన గురుకులంలో ఘనంగా**

**భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి టి.హరిసింగ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు రాజ్యాంగం గురించి వివరిస్తూ, రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి, రాజ్యాంగం అవశ్యకత గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ మాట్లాడుతూ..రాజ్యాంగం భారతదేశ పరిపాలన వ్యవస్థకు దిక్సూచి లాంటిదని, ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం అని కొనియాడుతూ, ప్రతి విద్యార్థి రాజ్యాంగ గ్రంథం చదవాలనీ తెలిపారు. విద్యార్థుల ఉపన్యాసాలు అంబేద్కర్, రాజ్యాంగంపై పాటలు అలరించాయి. కార్యక్రమంలో ఆర్‌సిఓ టి. హరిసింగ్, ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, వార్డెన్ బలరాములు, రాజబాబు, కృష్ణమాచారి, నీలిమ, స్వప్న, గోపాలకృష్ణ, శ్రవణ్, నరసింహ, సర్దార్సింగ్, పీడీ మహేందర్, పిఇటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఏఎన్ఎం ప్రీతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాళేశ్వరంలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

**-భక్తి శ్రద్ధలతో సాగిన సుబ్రహ్మణ్య షష్టి,**

**స్వామి వారికి ప్రత్యేక పూజలు**

**-ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ**

**ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు**

మహదేవపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గలశ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం ఉదయం 10:30 గంటలకు దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మహేష్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

మహదేవపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం నుండి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్. మహేష్ సన్మానించి అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ గన్‌రెడ్డి తమాష రెడ్డిలు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవాలి

**-ఎన్నికల బందోబస్తుకు పటిష్ట ఏర్పాట్లు**

**-ప్రలోభాలకు తావునివ్వకుండా**

**ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

మహదేవపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



రానున్న స్థానిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలు పలు చోట్ల గుర్తించినట్లు, అక్కడ ప్రత్యేక పోలీస్ బలగాలను నియమించి నిఘా మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలను అందరూ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. ప్రజలు మంచి నాయకుడిని తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించిన ఆయన, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి ఉన్నారు.

## బయ్యారంలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 26.

బయ్యారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల కమిటీ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు.అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ముందుగా బయ్యారం మండల కేంద్రం పలు వీధులలో కీర్తనలు చేసుకుంటూ మండలంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గురు స్వామి పూర్ణ చందర్,రమేష్ రెడ్డి,సాయి,నరేష్, సుమన్ ఇతర స్వాములు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ లో డాక్టరేట్ పొందిన ఊరటి మహేష్

దుగ్గొండి, నవంబర్ 26, ప్రభాతవార్త

ఉద్యానవన రంగంలో విశేష ప్రతిభ కనబరచి అతిచిన్న వయసులో డాక్టరేట్ పట్టా సాధించి అందరిమన్ననలు పొందాడు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామవాసి.వివరాల్లోకి వెళితే దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన,మహమ్మదపురం వ్యవసాయ సహకార సొసైటి చైర్మన్ ఊరటి సునీత మైపాల్ రెడ్డిల కుమారుడు డాక్టర్ ఊరటి మహేష్ ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం కావడంతో వారికష్టంతో చదువుపై మక్కువ పెంచుకున్నాడు.చిన్ననాటి నుండే ఉన్నత చదువుల వైపుకు అడుగువేసి వ్యవసాయ ఉద్యానవన రంగం నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశాడు.అనంతరం పిహెచ్ డి చేసేందుకు గాను మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించిన యువ విద్యావేత్త పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టానందుకున్నాడు.ఈ యువ విద్యావేత్త 27 ఏళ్లకే డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ నుండి హార్టికల్చర్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డి) లో పట్టా పొందేందుకు గాను పరిశోధన మార్గదర్శకులు డాక్టర్ కె.ఎం. యువరాజ్ ఆధ్వర్యంలో స్వాలో రూట్ (డికాల్పిస్ హామిల్టోనీ) పరిశోధన అంశంతో జన్యు వైవిధ్యం మరియు విలువ పెంపుపై అధ్యయనాలు పూర్తి చేశాడు. ఈ యువ విద్యావేత్త. 2016-2020 విద్యా సంవత్సరంలో కొండాలక్ష్మణ బాపూజీ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీలో బి.ఎస్.సి హార్టికల్చర్ లో తన ప్రతిభతో 7.98 ఓ.జీ.పి.ఏ సాధించాడు.అనంతరం 2020-2022 కాలంలో కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి హార్టికల్చర్ పూర్తి చేసి ఓ జీ పి ఏ 8.95 సాధించాడు. 2022-2025 లో డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీలో పిహెచ్.డి పూర్తి చేసి ఓ జీ పి ఏ 9.37 సాధించాడు.తన పరిశోధనలో స్వాలో రూట్ ఒక ఔషధ మొక్కగా ఉండడంతో జన్యు వైవిధ్యం,విలువ పెంపు అవకాశాలను లోతుగా అధ్యయనం చేసి శభాష్ అనిపించాడు.ఈ పరిశోధన ఉద్యాన ఉత్పత్తుల వినియోగం మరియు మార్కెట్ విలువ పెంపులో కొత్త మార్గాలను చూపనుందని విశ్వవిద్యాలయ అధ్యాపకులు మహేష్ ప్రతిభకు మంత్రముగ్ధులయ్యారు.విద్యాభ్యాసం చేస్తూనే డాక్టర్ మహేష్విద్యా ప్రయాణంలో దేశీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పేపర్లను ప్రజెంట్ చేసి అనేక అవార్డులను సొంతం చేసుకున్నాడు.పరిశోధన మరియు శాస్త్రీయ ప్రజెంటేషన్లలో తమ ప్రతిభను నిరూపించాడు. అచ్చిన వయసులోనే డాక్టర్ సాధించడంతో దుగ్గొండి మండల వివిధ శాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు వర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని డాక్టర్ ఊరటి మహేష్ ప్రస్తుత యువతకు సందేశం పంపారు.భవిష్యత్తులో పరిశోధన, బోధన,మరియు ఉద్యాన రంగ అభివృద్ధిలో సేవలను కొనసాగించాలనే ఆలోచనతో మహేష్ ముందుకెళ్తున్నారు.చిత్తశుద్ధి, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డాక్టరేట్ పొందడం గర్వంగా ఉన్నది.తల్లిదండ్రులు.వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మా కుమారుడు డాక్టర్ మహేష్ తన కష్టాన్ని చూస్తూ ఉన్నత చదువులు చదివి నేడు ఉద్యానవన రంగంలో డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఊరటి సునీత మైపాల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.





## ఆర్టీసీ డ్రైవర్‌ను కొట్టిన నిందితులు అరెస్ట్

నర్సంపేట,నవంబర్ 26,ప్రభాతవార్త



ఆర్టీసీ డ్రైవర్‌ను అసభ్యకరంగా తిట్టడమే కాకుండ కొట్టిన కేసులో ఇద్దరు నిందితులను స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి.దొంతి రాంరెడ్డి,దొంతి లక్ష్మారెడ్డి అనే ప్రయాణికులు హైదరాబాద్ నుండి మహబూబాబాద్‌కు వస్తున్న బస్సులో వరంగల్‌లో ఎక్కి నర్సంపేటకు టికెట్ తీసుకున్నారు.బస్సు నర్సంపేటకు రాగానే బస్సు డ్రైవర్,కండక్టర్లు నర్సంపేట వచ్చిందని దిగమని చెప్పడంతో వారిద్దరు అసభ్యంగా తిట్టడమే కాకుండా డ్రైవర్ వెంకటయ్యను కొట్టారు.దీంతో డ్రైవర్ ఫిర్యాదు మేరకు వారిద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త

వరల్డ్ స్టూడెంట్స్ డే సందర్భంగా కస్తూర్బా విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఎస్సే రైటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి వి.వర్షిత,రెండవ బహుమతి రుత్విక,మూడవ బహుమతి తేజస్విని,అదే విధంగా ఉత్తమ విద్యార్థులకు మెడల్స్ మొదటి బహుమతి వి.వర్ష,రెండవ బహుమతి రశ్మిత,మూడో బహుమతి జి వైష్ణవి,కన్సోలేషన్ బహుమతి సంధ్యలకు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుమతులు చెన్నారావుపేట లీడ్ ఫౌండేషన్ మండల ఇన్చార్జి నర్మెట యాదగిరి, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంచాల హరీష్, రూపిక,శ్రావణ్ కుమార్, సాదు నరసింహారావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజస్వినీ, రాజ్యలక్ష్మి క్ష్మ,దేవిక,సంధ్యారాణి, కమలమ్మ, సుజాత, ఉమా, షాహీనా,అనిత, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి భారతీయుడికి స్వేచ్ఛ,హక్కులు,బాధ్యతలు కల్పించే పవిత్ర గ్రంథమని,దేశ ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోషల్ స్టడీస్ విభాగ ఉపాధ్యాయులు ఏ.ఉదయ్ కుమార్,హంస రామకృష్ణ రాజ్యాంగ ప్రాశస్త్యం,దాని రూపకల్పన,ప్రధాన హక్కులు - కర్తవ్యాలు,ప్రజాస్వామ్య విలువల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీ రావు ,జి.సుందర్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న,జూనియర్ అసిస్టెంట్ జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..:** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంచాల హరీష్.మండల కన్వీనింగ్ కమిటీ బాధ్యులు నర్మెట యాదగిరి.. రూపిక శ్రావణ్ కుమార్,సాదు నర్సింగరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి,ఉపాధ్యాయులు తేజస్విని,పల్లవి, సంధ్యారాణి, రాజ్యలక్ష్మి క్ష్మ,కమలమ్మ, దేవిక, స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతాప సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త

మాజీ ఎంపీపీ,మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ యాదవ్ తండ్రి అయినటువంటి జల్లి గ్రామం మాజీ సర్పంచ్ జక్కా కొమురయ్య ఇటీవల చనిపోగా ఆయన సంతాప సభ వేడుకలు మంగళవారం జరిగాయి.కాగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇందులో పాల్గొని కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న,ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్,మాజీ జడ్పిటిసి సొసైటి చైర్మన్లు,సొసైటి డైరెక్టర్లు,మండల కమిటీ సభ్యులు,మాజీ మండల ప్రజా ప్రతినిధులు,అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి రైన్‌కోట్స్ అందజేత

మహబూబాబాద్ టౌన్,నవంబర్26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి డీజీపి కార్యాలయం నుండి వచ్చిన రైన్‌కోట్స్, టీషర్ట్స్‌ను బుధవారం జిల్లా ఎస్పి శబరీష్ అందజేశారు. ప్రతి సంవత్సరం కాలానికి అనుగుణంగా పోలీస్ సిబ్బంది విధులు సమర్థవంతంగా నిర్వహించేలా ఉండడం కోసం రైన్‌కోట్స్, స్వెట్టర్స్, బ్లాంకెట్స్, టీషర్ట్స్ డీజీపీ కార్యాలయం నుండి కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి శ్రీనివాస్, డీఎస్పి విజయ్ ప్రతాప్, ఆర్.ఐ భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

దుగ్గొండి, నవంబర్ 26, ప్రభాతవార్త




కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దుగ్గొండి తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘంజిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9.12.2021 రోజున రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు అమలు చేయాలి వరి ధాన్యం సేకరణ పై తేమశాతాన్ని 17 నుండి 22 శాతానికి పెంచాలి రైతులు వ్యవసాయ కార్మికులు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేయొద్దు భారతదేశంపై అమెరికా 50!! సుంకాన్ని విధించడానికి ఎదుర్కోవాలి పత్తి పాడి పరిశ్రమ రంగాన్ని స్వేచ్ఛ వాణిజ్యం వద్దు 11శాతం దిగుమతి సుంకాన్ని రద్దుచేసినోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎల్ఐసి వంటి కార్పొరేషన్ ద్వారా పంటలు పశువుల కోసం బీమాను నిర్వహించే ఏర్పాటు చే కేంద్ర బడ్జెట్లో తగ్గించిన 87 వేల కోట్ల రూపాయల ఎరువుసబ్సిడీ పునర్దించాలి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సేకరించిన భూమి భూ బాధ్యతలకు గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు ఇవ్వాలి బిల్లింగ్ రంగం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బోల్ల కొమురయ్య కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి కనీస వేతనాల హక్కునరక్షి ంచాలి సహజ వనరులను గిరిజనులకు కాపాడానికి అటవీ చట్టం హక్కును అమలు చేయాలి రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల వృద్ధాప్యం పింఛను ఇవ్వాలి ఇండో బ్రిటన్ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందని రద్దు చేయాలి రైతులు కార్మికులు ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందం ఒప్పందాన్ని రద్దు చేయాలి ఉపాధి పథకాన్ని నిధులు పెంచాలి ఈ పథకం ద్వారా సంవత్సరానికి200 రోజు లపని దినాలు పెంచాలి రోజు కనీసం కూలి 700 ఉండేలా చర్య తీసుకోవాలి ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,రైతు సంఘం మండల కార్యదర్శి అక్క పెల్లి సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రవి, రైతు సంఘంనాయకులు కొంగర నరసింహ స్వామి, కోడం రమేష్, బిల్డింగ్ రంగం మండల అధ్యక్షులు బొజ్జ సంపత్, శివరాత్రి సాంబయ్య, వేదిరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లాలోని 9 మండలాల్లో సర్పంచ్,**
**వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు.**
**ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేయాలి.**
**నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ పై బుధవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ శ్రీధర్, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామ పంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింప చేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యా లయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింప జేయాలని సూచించారు. ఎన్నికల నిర్వ హణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబం ధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వ హణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అ వ ం ల య ో ్ య ల ా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ వెంకటేష్, డీ.పీ.ఓ శ్రీధర్, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సహకరించాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, స్వీకరించిన నామినేషన్ లను పరిశీలన చేసి నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని, అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీల నాయకులు , ప్రజా పతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ శ్రీధర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు జన్మదిన వేడుకలు.

**మంగపేట నవంబర్26, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా తెలంగాణా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య హాజరై నాగేంద్రబాబు కు పుట్టిన రోజు సందర్బంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా రవాణా శాఖ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ను ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేయడం జరిగింది.



## భారత రాజ్యాంగ దినోత్సవం

**మంగపేట నవంబర్26, ప్రభాతవార్త.**



తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు మరియు మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకుని సంవత్సరం పూర్తి అయినా సందర్బంగా మంగపేట మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనమైన నివాళులు అర్పించి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమం లో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిడిపల్లి వెంకటేశ్వర్లు, విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,అంబేద్కర్ సంఘం గౌరవ సలహాదర్లు ఎర్రం స్వామి, పూజారి సురేందర్ బాబు,సీనియర్ నాయకులు గుళ్లగట్టు విజయరావు ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, జిల్లా నాయకులు ఎల్ పి ముత్యాలు,మహిళా నాయకురాలు కాటూరి సుగుణ ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ,మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం మంగపేట మండల కమిటీ నాయకులు, బసరికాని నాగార్జున దాసరి ఎల్లయ్య బూర్గుల సతీష్, జాడి సంబశివరావు,్డ రవి, నరంహారావు, రామటెంకి మాణిక్యం కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి బుజ్జి,యెంపెల్లి దేవందర్, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య,బోడ సతీష్, గోమాస్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ , సహాయ కేంద్రం ఏర్పాటు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు సహాయ కేంద్రం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.జగిత్యాల జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు జరుగుతా యని, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని 24..7 సేవల కొరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా నోడల్ అధికారులు గా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. నరేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. నరేష్ మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ లను నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నోడల్ ఆఫీసర్లు బి. నరేష్, పి. నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో స్థానిక సంస్థల వారు షురూ

## పల్లెల్లో ఆసక్తికరంగా పంచాయతీ పోరు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల షెడ్యూల్ విడుదల కావడంతో మొదలైన సందడి ఫస్ట్ విడత డిసెంబర్ 11 తేదీనే పోలింగ్,అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పార్టీల కోలాహలం, పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రతి పల్లెలోనూ పంచాయితీ పోరుపై సందడి నెలకొంది. మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో 154 వార్డులకు ఈనెల 11న ఎన్నికలు జరగనున్నాయి. 27 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుంది. ఇప్పటికే పసర గ్రామంలో సిపిఎం పార్టీ గత రెండు రోజుల నుండి తన రాజకీయ ప్రచారాన్ని ప్రారంభించి ముందు వరుసలో ఉంది. ఎక్కడెక్కడ ఏ వార్డులకు ఏఏ సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను నిలబెడుతున్నాము వారికి సంబంధించిన సర్టిఫికెట్లు బలపరిచే వారి ఎంపిక పూర్తి చేసుకొని ముందుకు సాగుతోంది. మండలంలో చల్వాయి పసర గోవిందరావుపేట గ్రామాలు మేజర్ పంచాయతీలు కాగా మిగతా 15 పంచాయతీలు మైనర్ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం మీద 25 వేల 441 మంది ఓటర్లు తమ ఓటు హక్కును పంచాయతీ ఎన్నికలలో వినియోగించుకోనున్నారు. 17 పంచాయతీలలో దాదాపుగా ద్విముఖం పోటీకి మాత్రమే అవకాశం ఉండగా ఒక్క పసరాలో మాత్రం త్రిముక పోటీ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇండిపెండెంట్ గుర్తులతో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఓటర్లను రాజకీయ పార్టీలు ప్రభావితం చేస్తున్నాయి. మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రైతు బంధు రైతు బీమా సన్నధాన్యానికి బోనస్ వంటి ప్రజాకర్షణ పథకాలు ప్రజాదరణతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తుందన్న ఆశాభావాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. సామాజిక సమస్యగా మారిన కోతుల బెడద, రహదారుల సమస్య, ధాన్యం కొనుగోలు, త్రాగునీరు, అర్హులైన వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు, పెన్షన్లు అనేక రకాల ప్రజా సమస్యలపై అనేక రకాల ఉద్యమాలు నిర్వహించిన సిపిఎం పార్టీ తమ పోటీ చేస్తున్న పసర లో ఎంతగానో ఉపయోగపడుతుందన్న దృక్పథంతో ప్రచారంలో ముందున్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఉచిత బస్సు ప్రయాణంలో ఎదురవుతున్న సమస్యలు, పూర్తిస్థాయిలో అమలు కానీ రుణమాఫీ, పూర్తిస్థాయిలో అందని సబ్సిడీ గ్యాస్, గత రబీ నుండి రైతులకు అందని సన్నధాన్యం బోనస్, ఒకటేమిటి అనేక రకాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందంటూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మెజారిటీ సర్పంచ్ స్థానాలను సాధించాలన్న లక్ష్యంతో కదం తొక్కుతున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో సభలు సమావేశాలతో సర్పంచులు వార్డు మెంబర్ల ఎంపికకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ అభ్యర్థులు పలుచోట్ల ముందుకు రాకపోవడంతో ఐదు సంవత్సరాలలో 39,0000/ లక్షల రూపాయలు వేతన రూపంలో వస్తున్నాయని మరికొంత చేతి నుండి పెట్టుకుంటే కొంత పార్టీ అరేంజ్ చేస్తుందని చెబుతూ అభ్యర్థులను ప్రోత్సహిస్తున్నారు. మరికొందరు ఏది ఏమైనా ఈసారి సర్పంచ్ పీఠంపై కూర్చోవాలన్న ఉబలాటంతో ముందుకు వస్తున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో మొట్లగూడెం, ముత్తాపూర్, రంగాపూర్, పాపయ్యపల్లి, రాఘవపట్నం పంచాయతీలు సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది ప్రతి చోట ఎలక్షన్ తప్పేటట్టు లేదని రాజకీయ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం నవంబర్ 26:**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రజలు ఉపయోగించుకొని దేశ సమగ్రత కొరకు పాటుపడాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చిటమట రఘు. జాతీయ తెలంగాణ మాల మాహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ లు అన్నారు ఏటూర్ నాగారం మండల కేంద్రంలో నీ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా సంఘాల నాయకులు, పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు . అంబేద్కర్ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు . వావిలాల నరసింహారావు. పడిదల హనుమంతు .వావిలాల సాంబశివరావు. కొండ గొర్ల పోచయ్య. దొంగిరి మధు. తాజ్. వికాస్. కందుకూరి రతన్. పాగా నాగరాజు. అన్నమయ్య. పరికి వేణుగోపాల్. కట్కూరి రాధిక. కర్లఅరుణ. తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులను వాపస్ తీసుకోవాలి

### రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి
### ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలి
### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్
### కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా



**నవంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ఇండియా కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి ప్రదర్శనగా కలెక్టరేట్ కు చేరుకున్నారు.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, బిజెపి రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని పెద్ద ఎత్తున దారి పొడుగునా నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ నవంబర్ 21వ తేదీన కొత్త కార్మిక కోడులు అమలులోకి వస్తాయని కేంద్ర బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దానిని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు కార్మిక కోడుల వలన తిరిగి భారత కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టే విధంగా ఆ కోడులు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు, ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని లేబర్ కోడుల వలన 12 గంటలకు పెరుగుతుందని అన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మికులకు వ్యతిరేకంగా కొత్త లేబర్ కోడులను తీసుకువచ్చారని, దీంతో పెట్టుబడిదారుల ప్రయోజనాలు ఇదేచ్ఛగా కార్మికుల శ్రమను దోపిడీ చేయడం, సహజ వనరులను కొల్లగొట్టడం కోసం ఇవి ఉపయోగపడతాయని రమేష్ మండిపడ్డారు, ఎవరు అడిగారని..? ఎవరి ప్రయోజనాల కోసం..? ఈ కార్మిక కోడులను తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతనాలను అమలు చేయాలని సహజ వనరుల సంరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని రాగుల రమేష్ హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హంసారెడ్డి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు నున్న అప్పారావు, ఏఐటియూసీ నాయకులు ఏ ధర్మరాజు, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ రావు, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల దేశ రైతాంగము, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు విమర్శించారు. పత్తి దిగుమతి పై 11 టాక్సు్ను తగ్గించడం మూలంగా పత్తిని పండించే రైతులు పత్తి అమ్ముకోవడానికి దళారులను సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడిందని,సీసీఐ ఎకరానికి 7 క్వింటాలు మాత్రమే కొంటామని సీలింగ్ పెట్టడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వారు మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి పట్టణాలకు వర్తించే విధంగా చట్టం చేసి రోజుకు కూలి 700 రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. 2020 నవంబర్ 26వ తేదీన దేశ రాజధాని లో రైతాంగ పోరాటం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు పోరాటాలు జరుగుతున్నాయని ఈ పోరాటాలను గౌరవించి రైతు, ప్రజా, కార్మిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఇతర నాయకులు పుల్ల అశోక్, బొల్లారం సంపత్, బొట్ల బిక్షపతి,వేలు రజిత, గద్దం నాగార్జున, రాఘవులు డి భాను నాయక్, కాడబోయిన లింగయ్య, మంద మల్లేశం, ఎన్ రజిత, ఏ యాకయ్య, కారు ఉపేందర్, లోతోపాటు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## ఎంతటి వారినైనా వదిలేది లేదు

### కుంజా సూర్య.
### జగదీష్ పైన దాడి కావాలని చేసిందే.
### అధికారులు చర్యలు తీసుకోవాలి.



మంగపేట నవంబర్26, మంగపేట మండలంలోని కమలాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ పైన గత 3రోజుల క్రితం కొందరు కావాలనే దాడి చేసి దారుణంగా కొట్టారు.వారిని విడిచి పెట్టేది లేదని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మంత్రి సీతక్క కుమారుడు సూర్య హెచ్చరించారు. ఆయన బుధవారం కమలాపురం లోని జగదీష్ ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. జగదీష్ పైన దాడి కావాలనే చేసినట్లుగా ఉందని సుమారు 20మంది అతనిపై దాడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయని సూర్య అన్నారు. వారి వెనుక ఎవరు ఉన్నా చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. వెంటనే మంగపేట ఎస్ఐ. టీవీఆర్ సూరి కి ఫోన్ చేసి మాట్లాడారు. కేసు వివరాలు తెలుసుకున్నారు. ఎంతటివరినైనా వదలొద్దని వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.. జగదీష్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. జగదీష్ కుటుంబానికి న్యాయం చేస్తాం, అండగా ఉంటామన్నారు. ఆయన వెంట నాయకులు అయ్యోరి యణయ్య, ఆదినారాయణ, చంద్రకళ ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త :**


పట్టణంలోని మున్సిపాల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి రాజ్యాంగంలో గల చట్టాలను వివరించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రజాస్వామ్యానికి పునాది రాజ్యాంగం

**నవంబర్ 26, ప్రభాతవార్త,(హన్మకొండ టౌన్**



: ప్రజాస్వామ్యానికి బలమైన పునాది రాజ్యాంగమని, రాజ్యాంగాన్ని సవ్యంగా అమలు చేసిన నాడే ప్రజాస్వామ్యం రక్షి ంచబడుతుందని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అన్నారు. 76 వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం వరంగల్ బార్ అసోసియేషన్ అంబేద్కర్ హాల్ లో ఘనంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కుల మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు గౌరవిస్తూ ఆశయాల వెలుగులో నడవాలని అన్నారు. మన రాజ్యాంగం మూడు శాశ్వత పునాదులపై నిలబడి ఉందని స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అప్పగిస్తాయంటూన్యాయవాదులుగా మన పాత్ర మరింత ముఖ్యమైనదని, హక్కులను రక్షి ంచడం, న్యాయాన్ని కాపాడడం, సమాజాన్ని చైతన్యపరచడం కూడా న్యాయవాదుల ధర్మమని అన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, కోశాధికారి సిరుమళ్ల అరుణ, సీనియర్ ఇ సి మెంబర్ ఇజ్జగిరి సురేష్, మహిళా సీనియర్ ఇ సి మెంబర్ కలకోట నిర్మల జ్యోతి, ఈసి సభ్యుడు మర్రి రాజు, సీనియర్ న్యాయవాదులు తీగల జీవన్ గౌడ్, వి వెంకట రత్నం, సాయిని నరేందర్, జన్ను పద్మ, మధుకర్ లు రాజ్యాంగం ఆవశ్యకత, నయావాదుల పాత్రపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కవిత, అంజలి, సౌందర్య, కల్యాణి, విలాసాగరం సురేందర్, సాంబశివరాజు, ఎగ్గడి సుందర్ రామ్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, గురిమల్ల రాజు, పి శ్రీనివాస్, అనిత, లోకేష్, తాళ్ళపల్లి మదూకర్ తదితరులు పాల్గొన్నారు.

# 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 26**

రాయపర్తి నవంబర్ 26 పీపుల్స్ డైరీ వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో :ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ దళిత రత్న అయిత యాకయ్య గారే కృష్ణమూర్తి దళిత రత్న అయిత మల్లేష్ విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు భవిష్యత్ భారతాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకంగా ఉంటుందని ఆ సమయంలో విద్యార్థులు చేయడం మార్గాలను విస్మరించి సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలని ఆయన అన్నారు. వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ 1000 నగదు రాజ్యాంగ పుస్తకం,ద్వితీయ 7 నగదు రాజ్యాంగ పుస్తకం,తృతీయ 500 నగదు రాజ్యాంగపుస్తకం , రాజ్యాంగ పుస్తకం , , కన్సోలేషన్ బహుమతులు, లకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి రాజు, ఉపేందర్, అంబేద్కర్ వాదులు ఐత సారయ్య, అయిత బాబు, గిద్దె ఎల్లయ్య, గారే బిక్షపతి, ఉబ్బని సింహాద్రి, అయిత అనిల్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్, అయిత యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ సీనియర్ సిటిజన్ ఫోరం ఘన సన్మాన సందేశం

**నవంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:విశాఖపట్నంలో మాట ఆధ్వర్యంలో, ఐడల్ గంధర్వ సంయుక్తంగా 27, 28, 29 నవంబర్ లో నిర్వహిస్తున్న విశిష్ట సన్మానోత్సవంలో మైస ఎర్రన్నకు ఆహ్వానం ప్రకటించిన సందర్భాన్నిపురస్కరించుకొని, బుధవారం హనుమకొండ సీనియర్ సిటిజన్ ఫోరం నెలవారీ సమావేశంలో వరంగల్, హనుమకొండ గర్వకిరీటం అయిన మైస ఎర్రన్న గారిని ఘనంగా సత్కరించడం జరిగింది.గత నెలలో మైన ఎర్రన్న ప్రజా వాగ్గేయకారులు మన తెలుగు కవుల 40 మంది రచించిన 112 సమాజ చైతన్య గీతాలను, లిరిక్స్ చూడకుండా, ఒకే రోజులో, ఏకధాటిగా, స్వచ్ఛమైన శృతి నాదంతో అనర్గళంగా ఆలపించి, ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పారు. ఈ సంగీత యజ్ఞం మన ప్రాంతపు ప్రతిష్ఠను కొత్త వెలుగులో నిలిపింది. ఈ గానయజ్ఞం విజయం వెనుక నిలిచిన శక్తుల్లో ఒకరైన సమన్వయకర్త బిటవరం



శ్రీమన్నారాయణ పేరు సభ ప్రత్యేకంగా స్మరించింది. వారు కాళోజీ కళాక్షేత్రంలో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో కర్త, కర్మ, క్రియ గా పాలుపంచుకుని, సమస్తం యజ్ఞాన్ని అందంగా నడిపి, విశిష్టతతో విజయవంతం చేశారు. మహిళా విభాగ సెక్రటరీ పి. సరళ, గౌరవ సభ్యులు కె. వీరభద్రరావు.మరియు ఇతర సభ్యులు పాల్గొని ప్రేమ, గౌరవం, ఆత్మీయతలతో వేడుకను మరింత రంజింప చేశారు.మన హనుమకొండ వరంగల్ నేల ఇచ్చిన ఈ రెండు విలువైన రత్నాలు మైస ఎర్రన్న, బిటవరం, శ్రీమన్నారాయణ. మా ప్రాంతపు గర్వచిహ్నాలు అని సభ ఏకమనసుతో ప్రకటించింది.

# స్థానిక సంస్థల ఎన్నికల గురించి అవగాహన కల్పించిన ఆర్టీవో

**రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 16రాయపర్తి**

మండల కేంద్రంలో ఆర్డీవో టి సుమ స్పెషల్ ఆఫీసర్ పి శ్రీపతి మైలారం రాగన్న గూడెం , పెరిక వేడు గ్రామపంచాయతీల్ని సందర్శించి స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులకు పలు సూచనలను చేశారు ఎలక్షన్ల ఎన్నికల నియమాలి నియమావళి ప్రకారం ఎలాంటి ఇబ్బందులు అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు.

# తెలంగాణను రాచి రంపార పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**తడిగుడతో గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలిబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**నవంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బుధవారం భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల, దిక్షా దివస్ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29, ఆరోజు కేసీఆర్ ను ఖమ్మం జిల్లాకు తరలించిన రోజు నా మనసులో ఇంకా తిరుగుతూనే ఉంది,

# పిఎఫ్ ఆఫీస్ వద్ద ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల ధర్నా

**నవంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:బుధవారం టిజిఎస్ ఆర్ టి సి విశ్రాంతి ఉద్యోగుల సంఘం మరియు వివిధ రంగాల ఈపీఎస్ 95, వివిధరంగాల ఈ పి ఎస్ పెన్షనర్స్ వారి సమస్యల పరిష్కారానికై హనుమకొండలో ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వరంగల్ రీజియన్ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉప్పు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పి ఎల్ ఎన్ రావు మాట్లాడుతూ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. తమ ప్రధాన డిమాండ్లైన 1) ఆర్టీసీ ఉద్యోగులు హయ్యర్ పెన్షన్ కోసం డిమాండ్ నోటీసులకు డబ్బులు చెల్లించి ఒక సంవత్సరం గడిచినా ఇంతవరకు వారికి డబ్బులు చెల్లించలేదు, వెంటనే వారికి హయ్యర్ పెన్షన్ శాంక్షన్ చేసి డబ్బులు చెల్లించాలి, 2) రిటైర్ ఎంప్లాయిస్ కి హయర్ పెన్షన్ కు ఏవో కొన్ని కొర్రిల పేరుతో తిరస్కరించారు. వాటిని వెంటనే పరిష్కరించి డిమాండ్ నోటీసులు ఇచ్చి హయ్యర్ పెన్షన్ శాంక్షన్ చేయాలి. 3) కొంతమందికి ఇప్పటికీ హయర్ పెన్షన్ డిమాండ్ నోటీసులు పంపలేదని అట్టివారికి వెంటనే డిమాండ్ నోటీసులు వెంటనే పంపాలి 4) తేదీ 31. 8 .2014 ముందు రిటైర్ అయిన ఉద్యోగులకు మినిమం పెన్షన్ 7500 ప్లస్ డిఎ మరియు ఆరోగ్యవస్తులు కల్పించాలని తదితర సమస్యలతో పాటు ఇంకా ఏమైనా రిటైర్మెంట్ ఉద్యోగులకు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు . ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, బూరనారాయణ, కొమురయ్య, ఎల్ స్వామి, ఎం.ఎస్.రావు, ఏ.టీ.రెడ్డి, రవీందర్, పాపయ్య, ఏ. కె. మూర్తి మరియు జి సి సి నుండి యాదగిరి, సత్తుపల్లి నుండి యల్. యస్. రెడ్డి, ఎప్డిసి నుండి ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించవలసిందిగా కోరుతూ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కి మెమోరను సమర్పించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అరూరి

**నవంబర్26(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని కొత్త పెల్లి (బట్టుపెల్లి) గ్రామానికి చెందిన పోలేపాక చంద్రయ్య,సువర్ణ,కూతురు సునీత,నవీన్ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్,తదితరులు న్నారు.

# డిసిసి అధ్యక్షులు ఇనగాలకు ఘన సన్మానం



**నవంబర్ 26, ప్రభాతవార్త,**

హన్మకొండ టౌన్ :వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా హనుమకొండ లో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఇనగాల వెంకట్రాంరెడ్డి ని శాల్వతో ఘనంగా సన్మానించారు. పూలబొకతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవరంగల్ పశ్చిమ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, ఉపాధ్యక్షులు గోవిందు మహాభాను, నిట్టి బాలరాజు, జిల్లెల కృష్ణమూర్తి, సముద్రాల సోమయ్య, జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ రాజు, పరకాల మండల అధ్యక్షుడు దుమల కిషోర్, నడుకుడ మండల అధ్యక్షుడు మేకల కుమారస్వామి, పరకాల బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు పల్లె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఆపాలి42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపు

**నవంబర్ 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం హనుమకొండ స్థానిక అంబేద్కర్ సెంటర్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్లే కార్డు పట్టుకొని నిరసన తెలిపారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల ఆపాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలుకు సిద్ధపడుతూ 9వ షెడ్యూల్లో చేర్చుటకు చట్టబద్ధత చేయుటకు ప్రణాళికలు వేయాలని, ప్రస్తుతము సర్పంచి ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే కేవలము 17.03!! మాత్రమే బీసీలకు ప్రభుత్వపరంగా కేటాయించడం జరిగిందని, ఇంతకన్నా బీసీలను అవమానపరిచినది ఏ ప్రభుత్వం లేదని, తిరిగి రిజర్వేషన్లను లెక్కలు సరి చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. గతంలో ప్రభుత్వాలు 22 శాతము స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించారు. రాజ్యాంగ బద్ధంగా రావలసిన హక్కులను ఈ ప్రభుత్వం కలరాస్తున్నదని అందరూ అంబేద్కర్ సాక్షి గా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిరసనలు, ఆక్రోసాన్ని, ఆవేదనను వెలుబుచ్చుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య మరియు రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం జాయింట్ సెక్రెటరీ ప్రొఫెసర్ కూరపాటి రమేష్ సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మహిళా సమాఖ్య అధ్యక్షులు సదాలక్ష్మి ్మ, కోఆర్డినేటర్లు అయిన పొదిలి సాయిబాబా, మేకల సుమన్, కట్కూరి అనిల్ బాబు యాదవ్, గుగులోతు రాజన్న నాయక్, సురేష్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.. !

## మూవ్ మెంట్ 21 వరంగల్ జిల్లా ఇంఛార్జి మైదం సంజీవ

**వరంగల్ సిటి నవంబర్26 ప్రభాతవార్త**




76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుజన వాదులు ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని 21 శతాబ్దపు బహుజన సంస్థ(మూవ్ మెంట్ 21)వరంగల్ జిల్లా ఇంఛార్జి మైదం సంజీవ పిలుపునిచ్చారు. బుదవారం ఖిలా వరంగల్ మండలం శంబునిపేట సెంటర్ నందు మైదం సంజీవ ఆధ్వర్యంలో76వ రాజ్యాంగ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి గౌరవ ప్రథమైన జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందిస్తూ అందరిలో సహోదరత్వాన్ని పెంపోందించాలని ప్రయత్నిస్తుందని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అన్నట్లు రాజ్యాంగం గొప్పదైతే సరిపోదు,దాన్ని అమలు చేసేవారు చిత్తశుద్ధితో ఉన్నప్పుడే ప్రజలకు రాజ్యాంగం మేలు చేయగలదని గుర్తు చేశారు.7 దశాబ్దాలు గడచినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రజల బతుకులు మారలేదని అన్నారు.ఆర్థిక అసమానతలు పెరుగుతున్న చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పి ఆచరణలో డబ్బు, పలుకుబడి ఉన్నవారు శిక్షల నుండి తప్పించుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఎన్నికల ప్రక్రియ అమ్మకం కొనుగోలు వ్యాపారంగా మారి పోయిందన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలను కోటీశ్వరులను చేస్తామని సాధ్యము కాని హామీలు ఇవ్వడం,డబ్బులు పంచడం,కులం,మత విశ్వాసాల ద్వారా ఎన్నికల్లో గెలిచి,సామాన్య ప్రజలకు కనీస అవసరాలు, ధరల పెరుగుదల, నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి వంటి విషయాలను నిరక్ష య్లం చేస్తున్నారు.కుల వివక్షత తీవ్ర రూపం దాలుస్తుంది. రాజ్యాంగాన్ని మార్చివేసి మను ధర్మాన్ని ప్రవేశపెట్టాలనే ప్రయాత్నాలు రాజ్యాంగానికి ప్రమాదకరం అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని మూవ్ మెంట్ 21 ద్వారా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్ డి సలీం,పూజారి హరి ప్రసాద్,సింగారపు రాజు,ఐతం నగేశ్.కె యాకుబ్,ఎమ్ అశోక్, సాంబమూర్తి, ప్రశాంత, యాకయ్య, రవి, రాజేశ్, క్రిష్ణ, ప్రభాకర్, పాష,రాంబాబు,రాజ్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమైనది

### ఎవివి కళాశాల కరస్పాండెంట్ డా.చందా విజయ్ కుమార్

**వరంగల్ సిటీ నవంబర్ 26 ప్రభాతవార్త**



భారతదేశం రాజ్యాంగం ప్రపంచంలో కెల్ల అత్యుత్తమైనదనిడాక్టర్ చందా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.చందా విజయకుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ సారధ్యంలో రాజ్యాంగ నిపుణులు ప్రపంచంలోని ఎక్కడ లేని విధంగా అత్యుత్తమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని అన్నారు. దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఎంతో దూర దృష్టి నైపుణ్యంతో బావి తరాల ప్రజల అవసరాలను గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని భారతదేశ పౌరుడు ప్రతి ఒక్కరూ ఈ రాజ్యాంగానికి నిబద్ధతతో, భక్తితో కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచే రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ బుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ సత్యనారాయణ ,చందా భారత మాత, లైఫ్ మెంబర్ చందా శ్రీకాంత్, జి వీరేష్ లింగం, రాజశేఖర్, డా.గోపి, డా వి.శ్రీధర్, రమేష్, రమ్యశ్రీ, జి శ్రీనివాస్, వై చండీశ్వర్, అనన్య, స్వప్న ,విజ్ఞాన్, లక్ష్మణ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్, కరుణశ్రీ, డా.వేణుగోపాల్, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పల్లె దావకాన ఆకస్మిక తనిఖీ

**భీమదేవరపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త:**

పల్లె దావఖానాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం



అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం రోజున ఇమినేషన్ డే సందర్భంగా డిఎంఎంహెచ్వో ఆకస్మికంగా గట్ల నర్సింగాపూర్ పల్లె దావఖానలో 18 వ్యాక్సిన్లను పదిమంది పిల్లలకు డోసులుగా ఇచ్చినట్లు రికార్డులను పరీక్షి ంచారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు 12 వారాల లోపు టిబి, సికిల్ సెల్ ఎనీమియా, వ్యాధులకు స్క్రీనింగ్ తప్పనిసరి చేయాలని, ప్రభుత్వ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆశ ఏఎన్ఎం సిబ్బంది ని ఆదేశించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలలో శాంతి భద్రతల పరిరక్షణ


**గీసుగొండ ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పవిత్ర ప్రక్రియ. ప్రతి ఒక్కరి ఓటు విలువైనది. ఈ ఎన్నికల సమయంలో గీసుకొండ మండలంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించడానికి ప్రభుత్వం, పోలీసులు, రెవిన్యూ, పంచాయతీ శాఖ మరియు ఎన్నికల శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయి. అందువల్ల ఈ నోటీసులో పేర్కొన్న నియమాలు ప్రజలకు, అభ్యర్థులకు, రాజకీయ కార్యకర్తలకు సమానంగా వర్తిస్తాయి. ఎన్నికల ఆచార నియమావళిని ఉల్లంఘించే ఏకార్యకలాపానికైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.ప్రజలు చట్టాన్ని గౌరవించి, అబద్ధ ప్రచారం, ద్వేషపూరిత వ్యాఖ్యలు, మద్యం పంపిణీ, డబ్బు ఇవ్వడం వంటి అనైతిక చర్యలకు దూరంగా ఉండాలని గీసుకొండ మండల" ఎమ్మార్వో రియాజుద్దీన్ "తెలిపారు. అభ్యర్థులు, పార్టీ నాయకులు తమ కార్యకర్తలను నియంత్రించి,చట్టపరమైన మార్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించాలి. ఎవరి అభిప్రాయం వారిది, ఓటు, నిర్ణయాన్ని బలవంతం చేయడం, బెదిరించడం లేదా ఎటువంటి రూపంలోనైనా ప్రభావితం చేయడం పూర్తిగా నిషేధితమైన చర్య.సామాన్య ప్రజలు కూడా తమ గ్రామంలో అనుమానాస్పద చర్యలు, ఆర్థిక లావాదేవీలు, మద్యం పంపిణీ, హింసాత్మక చర్యలు లేదా అనధికార ర్యాలీలు గమనించినట్లయితే వెంటనే తహసీల్దార్ కార్యాలయం లేదా పోలీస్ డిపార్ట్మెంట్కు సమాచారం అందచేయాలి. మీ సమాచారం పూర్తిగా రహస్యంగా ఉంచబడుతుంది.ముఖ్యంగా పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, క్రమశిక్షణగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలని వినయపూర్వకంగా కోరడమైనది. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత ఓటర్లు గుర్తించాలి అని గీసుకొండ తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తెలిపారు.

## అందరికి అందుబాటులో న్యాయం

**మహబూబాబాద్ టౌన్,నవంబర్11,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాతలు న్యాయసేవ సంస్థలకు నిర్దేశించిన అందరికి అందుబాటులో విద్య అనే లక్ష్యాన్ని చేరుకోవడానికి పారా లీగల్ వాలంటీర్లు కృతనిశ్చయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారాలీగల్ వాలంటీర్లకు పున:శ్చరణ కార్యక్రమం బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం, మధ్య వర్తిత్వ కేంద్రాల ద్వారా కేసుల సత్వర పరిష్కారం వంటి న్యాయ సేవా సంస్థ విధులను ప్రజలకు వివరించాలన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం పారా లీగల్ వాలంటీర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.




## సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు పోలీస్ వారి అధికారిక సూచనలు

**గీసుకొండ ప్రభాతవార్త**



రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గీసుకొండ పోలీస్ యంత్రాంగం ప్రజలు, అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలకు కొన్ని అధికారిక సూచనలు తెలియజేయడ మైనది.ఎన్నికల ఆచార నియమావళి అమలులో ఉండగా శాంతి భద్రత కాపాడటం అందరి బాధ్యత అని ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ అన్నారు. ప్రజలు తప్పనిసరిగాపాటించాల్సిన ముఖ్య సూచనలు: శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలు నిషే దించాలి.గొడవలు, బెదిరింపులు, దాడులు చేయకూడదు.ప్రత్యర్థి ప్రచారాన్ని అడ్డుకోవడం నేరం.శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. అనధికారిక సమావేశాలు, ర్యాలీలు నిషేధం.అనుమతి లేకుండా బైక్ ర్యాలీలు, మీటింగులు పెట్టకూడదు. రాత్రి 10 తర్వాత ప్రచారం నిషేధం. ఓటర్లను ప్రభావితం చేయడానికి మద్యం, డబ్బు పంపిణీ నేరం.మద్యం నిల్వలు, సారుగు గోదాంలపై ప్రత్యేక తనిఖీలు ఉల్లంఘన చేసినా వెంటనే కేసులు నమోదు. ప్రమాదకర ఆయుధాలుకత్తులు, కర్రలు, ఆయుధాలు తీసుకువెళ్లడం నేరం. వాటినిస్వాధీనం చేసి కొని ఆయుధ చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుంది. వాహనాలు !! లౌడ్స్పీకర్లపై నియంత్రణ.ప్రచార వాహనాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.అధిక ధ్వని, సమయానికి మించి లౌడ్స్పీకర్లు నిషేధం.నియమాలు పాటించని వాహనాలను స్వాధీనం చేసే అవకాశం ఉంది. రెచ్చగొట్టే / ద్వేషపూరిత ప్రసంగాలు నిషేధంకుల, మత, ప్రాంతీయ వైషమ్య పూరిత వ్యాఖ్యలు,అభ్యర్థులపై దూషణలకు పాల్పడినచో కఠిన చర్యలు తీసుకొనబడతాయి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం నిషేధం.పోస్టర్లు, ఫ్లెక్సీలు పబ్లిక్ ప్రాపర్టీపై అమర్చడం,వాల్ రైటింగ్స్ చేసినా కేసు నమోదు చేయబడుతుంది. పోలింగ్ రోజు ప్రత్యేక సూచనలుపోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధం.ఓటర్లను భయపెట్టడం, కొనుగోలు చేయడ0 నేరం.సిబ్బంది !! భద్రతా సిబ్బందితో పూర్తిగా సహకరించాలి.సోషల్ మీడియా పర్యవేక్షణ:తప్పుడు ప్రచారం, ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు పెట్టినచో ఐటి చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటాం.గ్రూప్ అడ్మిన్లు బాధ్యతగా వ్యవహరించాలి: అనుమానాస్పద కదలికలు, ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి.

## ఎల్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాసన దినోత్సవ వేడుకలు

**గీసుగొండ నవంబర్ 26 ప్రభాతవార్త.**

ఎలుకుర్తి హవేలీలో మంగళవారం శాసన దినోత్సవం (సంవిధాన దినోత్సవం) అనేక కార్యక్రమాలతో జరుపబడినది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు "ఎస్.పి. రంగనాథ్ " నేతృత్వంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వందనం అర్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్పీ రంగనాథ్, సంవిధానం ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడుతూ, "దేశ సార్వభౌమాధికార, సమగ్రతను కాపాడేందుకు మన సంవిధానం ఒక సుదృఢమైన ఆధారం అని అన్నారు. ప్రతి పౌరుడు సంవిధానంలోని సూత్రాలను అర్థం చేసుకోవడం మరియు పాటించడం చాలా అవసరం" అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ రంగనాథ్, విద్యార్థులందరినీ సంయుక్తంగా సంవిధాన పూర్వికను చదవడానికి నేతృత్వం వహించారు. పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదులు మరియు బోర్డులు భారత జాతీయ పతాకం మరియు సంవిధాన నిబంధనలతో అలంకరించబడ్డాయ. శాసన దినోత్సవం లోభాగంగా, పాఠశాలలో" క్విజ్ కాంపిటీషన్" ఉపాధ్యాయురాలు ప్రవళిక నిర్వహించారు. అలాగేవాదప్రతివాద (డిబేట్), నిబంధ రచన (ఎస్సే రైటింగ్), చిత్రలేఖన (పెయింటింగ్) పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు బహుమతులను పంపిణీ చేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్మయి, శ్రీనివాస్, విజయలక్ష్మి, సాంబయ్య,కిషోర్, కిషన్, సురేష్, ప్రవళిక గార్లు మరియు అలీసా, మాధవి, శంకర్, రమ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మోసం.. వంచన.. దగా..!!

## - ఫోర్‌ట్వంటీ హామీలతో మోసం
## - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇచ్చిన హామీలను ఒక్కటి చేయలేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని... కాంగ్రెస్ అంటేనే మోసం... వంచన... దగా.. అని, ఫోర్‌ట్వంటీ హామీలను ప్రజలను నట్టేటా ముంచిింది కాంగ్రెస్‌పార్టీ అని బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి, రానున్న దీక్ష దివాస్ సందర్భంగా జనగామ జిల్లాకు చెందిన మూడు నియోజకవర్గాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ పరిధిలోగల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటినుంచి జనగామ కేసీఆర్ వెంటే ఉందని, జిల్లాలో మీ స్పందన చూస్తుంటే నాకు రాష్ట్రంలో ఎక్కడలేని మాస్ ఫాలోయింగ్ కనిపిస్తుందన్నారు. ఉప ఎన్నికల్లో సీఎంను ఉరికించామని, జూబ్లీహిల్స్‌లో రేవంత్‌రెడ్డి గెలుపు ఎలా ఉందంటే దొంగ ఓట్లు వేయించుకున్న ఓట్లు, కొనుక్కున్న ఓట్లతో గట్టెక్కాడన్నారు. ఉప ఎన్నికల వల్ల మైనార్టీవారికి మంత్రిపదవి వచ్చిందన్నారు. పార్టీ మారిన పదిమంది రాజీనామాచేసి ఎన్నికలకు వచ్చే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా అన్నారు. ఇచ్చిన హామీలలో ఒక్కటికూడా చేయలేదని, రేవంత్‌రెడ్డి నీకు.. నీ పార్టీకి దమ్ముంటే 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలి కానీ కేంద్ర ప్రభుత్వం ఆపిందని సాకులు చెబుతున్నాడని విమర్శించారు. ఐతే ఉద్యోగాలలో, విద్యలో ప్రభుత్వ కాంట్రాక్టులలో 42శాతం రిజర్వేషన్ ఇవ్వవచ్చుకదా.. అది నీదగ్గర ఉన్నా కానీ ఇవ్వడంలేదన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ఇవ్వడంలేదని, 51శాతం బీసీ లెక్కను 46శాతంకు తగ్గించిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు 24శాతం బీసీ రిజర్వేషన్ ఉన్నది ఇప్పుడు 15శాతానికి తగ్గించారని, కాంగ్రెస్ అంటేనే మోసం.. వంచన..దగా అని, కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు చారాణవంతుకూడా ఏమీ చేయలేదని, రైతులకు పోయినసారి బోనస్‌లను కూడా ఇప్పటికీ అందించలేదన్నారు. ఒకసంవత్సరంలో రెండులక్షల ఉద్యోగాలు అని ఇవ్వలేదని అన్నీ ఫోర్‌ట్వంటీ హామీలు ఇచ్చి మోసం చేశాడని ఆరోపించారు. ఢిల్లీని కొట్టిన వారం ఈ ఎన్నికల్లో ఈ మూడుఫీట్లు ఉన్న రేవంత్‌రెడ్డిని కొట్టడం మనకు ఒక లెక్క కాదన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఏం కోల్పోయారో తెలుసుకున్నారన్నారు. ఏ ఎన్నికలు అయినా నాకు మాత్రం జనగామపై నమ్మకం ఉందన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని చూస్తే మీరు స్థానిక సంస్థలు, ఏ ఎన్నికలు వచ్చినా గెలిపించి సాధిస్తారనే నమ్మకం పెరిగిందన్నారు. ఈనెల 29న కేసీఆర్ దీక్ష దివస్‌ను ఘనంగా చేయాలని, ఇది విద్యార్థులకు తెలియాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసత్తా చాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్, మూడు నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :*

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందరూ పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మొదటి విడతలో భాగంగా ఐదు మండలాల్లో ప్రారంభం కానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆర్డీఓ, తహసీల్దార్, డిపిఓ, ఎంపీడీఓ సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ బుధవారం గూగుల్ మీటింగ్ ద్వారా ఎన్నికల నిర్వహణ మీద దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్ల స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు .రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలు పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ఓటర్లను ప్రభావితంచేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురిచేసే వస్తువుల పంపిణీపై పటిష్ఠ నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధులపట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.



జనగామ వార్త

## ఏఐఎఫ్‌బీ జిల్లా కన్వీనర్.. కో కన్వీనర్ నియామకం

### - కన్వీనర్‌గా ఈగం శ్రీనివాస్
### - కోకన్వీనర్‌గా యాసారపు కరుణాకర్

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జనగామ జిల్లా సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా బొమ్మిశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కంట్రోల్ కమిటీ



చైర్మన్ అందెబీరన్న హాజరై జనగామ జిల్లా కన్వీనర్ ఈగం శ్రీనివాస్, కో కన్వీనర్‌గా యాసారపు కరుణాకర్‌లను నియమించారు. అనంతరం అందెబీరన్న మాటాలనడుతూ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీనుంచి అభ్యర్థులను బరిలో నిలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నేతాజీసుభాష్‌చంద్రబోస్ ఆశయ సాధనకోసం ప్రజలు పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

## వృద్ధులకు బ్లాంకెట్లు పంపిణీ

*నర్మెట, నవంబరు 26 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని గండిరామారం గ్రామంలో రేసింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదవృద్ధులకు బుధవారం బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉన్నందున బ్లాంకెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొండేటిరాజు, ఖాతా పవన్ కళ్యాణ్, ఏనుగుల వేలంగిని, గద్దల కిషోర్, గద్దల విజయ్, మాటూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జీపీల వారీగా సర్పంచ్ అభ్యర్థి ఆశావహులు వీరే..!

*బచ్చన్నపేట, నవంబరు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గ్రామపంచాయతీల వారీగా సర్పంచ్ అభ్యర్థిత్వానికి మండలంలోని గ్రామాల వారీగా రిజర్వేషన్ల ప్రకారం పోటీచేసేందుకు ఆశావహులు ఎక్కువగానే మక్కువ చూపుతున్నారు. ఈసందర్భంగా ఆశావహుల వివరాలు ఇలా ఉన్నాయి.

- ఆలింపూర్ - ఎస్సీ(మహిళ) (పాకల నాగలక్ష్మీ, ప్రభాకర్, నర్సింహులు, పాకల రాజేశర్).
- బచ్చన్నపేట - ఎస్సీ(అల్వాల ఎల్లయ్య, అల్వాల నర్సింగరావు, ఫైన రాజశేఖర్, గంధమల్ల నరేందర్, గంధమల్ల నరేష్)
- బండనాగారం - బిసి (శివరాత్రి రాజనర్సయ్య, ఇజ్జగిరి రాములు, రాపల్లి చక్రపాణి)
- బసిరెడ్డిపల్లి - ఎస్సీ ( నల్ల పెద్దినర్సమ్మ, నల్ల అండాలు, కొమ్ము అన్నపూర్ణ)
- బోనకల్లూరు - జనరల్ (మహిళ) (చిక్కుడు కల్యాణకృష్ణ, బోదాసు లక్ష్మీశ్రీనివాస్)
- చిన్నరామన్‌చర్ల - జనరల్ (పిస్సింటి కావ్యశ్రీ, బాపురెడ్డి, ఎండి అజాం, నక్క సిద్దులు)
- దుబ్బకుంటపల్లి - బిసి (మహిళ) (కందుల నర్సింహులు, నల్లగొని కవిత, అనుప శ్రావణి, దాసరి సౌమ్య, కొంతం స్వామి, రాపాకరాజు)
- గంగాపూర్ - జనరల్ (ఎడ్ల, మధుసూదన్ రెడ్డి, బండారం వినయ్, బండారం క్రాంతి)
- గోపాల్‌నగర్ - జనరల్ (మహిళ) (పెరబోయిన పర్వతాములు, గిరబోయిన బాలసిద్దులు, వొద్ది వెంకటయ్య, పర్వతం పద్మ, వల్లాల ప్రసన్న)
- ఇటికాలపల్లి - ఎస్సీ (కొలుగూరి రాములు, నరేష్,)
- కట్కూర్ - జనరల్ (భావండ్ల కృష్ణంరాజు, ముసినిరాజు, నిడిగొండ శ్రీనివాస్, బల్లరవి)
- కేసిరెడ్డిపల్లి - బిసి (బాల్నె రమేష్, బాల్నె రాజేష్, కర్ణల వేణుగోపాల్)
- కొడవటూరు - బిసి (మహిళ) మల్లం శ్రీలత, నీల శైలజ, మినలపురం జలేందర్, కనకయ్య)
- కొన్నె - జనరల్ (మహిళ) (వేముల స్వప్నసాగర్, కొడురి స్వర్ణలత శివకుమార్, వేముల హరిత వెంకటేష్, ఉమ్మెతల కవిత మల్లారెడ్డి, ఉమ్మెతల కవిత బాల్‌రెడ్డి, వంచ వెంకట్‌రెడ్డి)
- లక్ష్మాపూర్ - జనరల్ (మహిళ) (నుకల స్పందన బాల్‌రెడ్డి, నుకల నర్సిరెడ్డి, పిడుగు మహేష్)
- లింగంపల్లి - జనరల్ (మహిళ) (మద్దికుంట రాధరెడ్డి, ఎండి.షమీంఅజీం, తిరుపతిరెడ్డి)
- మన్‌సాన్‌పల్లి - జనరల్ (గిస సందీప్, సకంపల్లి రవిందర్‌రెడ్డి, పొన్నం కరుణాకర్, చొక్కం నర్సింహులు)
- నాగిరెడ్డిపల్లి - ఎస్సీ (బంగారు మహేష్, ఇరుగు ప్రకాశ్, వెలండ రవి, బంగారు రవి, బొడికె కృష్ణ, బొడికె చంద్రయ్య, మల్లిగారి ప్రభాకర్, భిక్షపతి)
- నక్కవానిగూడెం - బిసి (జనరల్) (కంద్రోజు రవి, జక్కుల శంకరయ్య, జంకుల విజయ్, పోతుల వెంకటేష్ యాదవ్)
- నారాయణపురం - బిసి (మహిళ) (పరిదే స్వప్న శ్రీనివాస్, ఇండ్ల భూపాల్, పరిదే బిమేష్, ఒగ్గు శ్రీలతసిద్దులు, పొన్నబోయిన స్వప్న ప్రభాకర్)
- పడమటి కేశవపూర్ - బిసి (మహిళ) (జంగిటి సునిత విద్యానాథ్, జంగిటి సుమలత, జంగిటి అనిత, ఎర్రల్ల విజయ, బండారి శోభ)
- పోచన్నపేట - జనరల్ (గుడా సిద్దారెడ్డి, కంసాని మహేందర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, ఫిరోజ్, జుకంటి కిష్టయ్య, చింతపండు బాలకృష్ణ, కొయడ శ్రీనివాస్, గద్ద శ్రీనివాస్, పోతుల రాములు యదవ్, రామిని మదన్, సద్దినర్సిరెడ్డి, సద్దిసోమిరెడ్డి)
- రామచంద్రపురం - జనరల్ (ఆముదాల మల్లారెడ్డి, నర్మట అంజనేయులు, నల్ల రవిందర్ రెడ్డి, నాచగొని భరత్, ఆముదాల ఇంద్రారెడ్డి, గొలుసు కనకయ్య)
- సాల్వాపూర్ - జనరల్ (బండకింది హరిబాబు, బత్తిని వెంకటేష్, బండకింది బాలనరాయణ, బొయిని కొండస్వామి, మిద్దెల శ్రీధర్)
- తమ్మడపల్లి - బిసి (బేజాడి సిద్దులు, మేకల రాజు, మట్టబాలరాజు, బెల్లంకొండ వెంకటేష్)
- వీఎస్ఆర్ నగర్ - జనరల్ (మహిళ) (వంగ సురేందర్‌రెడ్డి, కాలియా చిట్టిబాబు, కొనేటి స్వామి, గొడుగు కమలకర్, ఎనుగుల శ్రీధర్)

# లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలి

నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడుల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు.ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో నర్సంపేటలోని అమరవీరుల స్తూపం ముందు అమలు జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు.అనంతరం మాట్లాడుతూకేంద్రంలోని బిజెపి,మోడీ సర్కార్ కరోనాకాలం 2021 లోనే కార్మిక వర్గం అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులను,ఆగ మేఘాల మీద తీసుకురావడం జరిగినది. ఆనాటి నుండి నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మిక వర్గం దేశవ్యాప్తంగా పోరాటం చేయుచున్నాను కార్మిక వర్గం యొక్క విన్నపాన్ని మన్నించకుండా,మొన్న జరిగిన బీహార్ ఎన్నికల ఫలితాల వెంటనే తాము తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను దేశవ్యాప్తంగా అమలు చేయడానికి జీవోను తీసుకురావడం జరిగినది.ఈ నాలుగు లేబర్ కోడుల ఫలితంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా, అనేకమంది కార్మికుల త్యాగాల ఫలితముగా,పోరాడి సాధించుకున్న హక్కులు మొత్తం హరించబడతాయి.సంఘం పెట్టుకునే హక్కు గాని వేతనాల పెంపు కోసం సమ్మె చేసుకునే హక్కు గాని, ప్రమాదాలు జరిగితే నష్టపరిహారాలు పొందే హక్కు గాని, ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచటం. కార్మిక హక్కులను రద్దుచేసి యాజమాన్యం వేసే ఎంగిలి మెతుకులపై ఆధారపడాల్సిన పరిస్థితిని కార్మిక వర్గానికి మోడీ సర్కార్ తీసుకువచ్చింది.ప్రధానంగా మోడీ సర్కార్ సామ్రాజ్యవాదా, బహుళ జాతి కంపెనీల, బడా పెట్టుబడిదారులకు భారతదేశ కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికె ఈ లేబర్ కోడులను తీసుకువచ్చింది. కానీ కార్మిక వర్గానికి, వారి జీవితాలకు ఈ లేబర్ కోడులు వెలుగునిస్తాయని, వారి జీవితాలను మెరుగుపరుస్తాయని తప్పుడు ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుంది. కావున కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనను తాము తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడుల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో కార్మిక వర్గం సంగటితంగా ఐక్యంగా నిలబడి తమ హక్కులను తాము కాపాడుకుంటారని తెలియ పరచటము జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర నాయకులు రుద్రారపూ ఎల్లన్న, జిల్లా నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, బొల్లివేన రమేష్, ఇప్ప బాబు సదానందం, రాజు కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వోకేషనల్ కళాశాల విద్యార్థుల ఓజేటి సెంటర్లను పరిశీలించిన విద్యాధికారి

నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



పట్టణంలోని ఎస్ఆర్ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఓజేటి సెంటర్లను జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనతో జిల్లా కార్యాలయ సిబ్బంది.అమ్మ హాస్పిటల్, జననీ హాస్పిటల్, సబ్‌స్టేషన్ తదితర కేంద్రాల్లో విద్యార్థుల శిక్షణ పరిస్థితులను పరిశీలించారు.ఓజేటి శిక్షణ వోకేషనల్ విద్యార్థులకు అత్యంత కీలకమని,ఇంటర్మీడియట్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం రెండు నెలల ఓజెటి తప్పనిసరి అని డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు.శిక్షణ ద్వారా నైపుణ్యాలు,ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతాయని,విద్యార్థులందరూ ప్రతిరోజూ శిక్షణకు తప్పనిసరిగా హాజరై రోజూ నేర్చుకున్న విషయాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగావకాశాల కోసం ఓజేటి శిక్షణ ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భనలో ఎస్ఆర్ వోకేషనల్ కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్, ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య,ఏవో లైన్ ప్రవీణ్,లెక్చరర్స్ సంతోష్, రమేష్, వెంకన్న, నగేష్, సునీత, దేవ్ సింగ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలోని ఆలయంలో చోరీ

చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త



ఆలయంలో చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి.ప్రధాన రహదారి చెంతనే ఉన్నటువంటి సిద్దేశ్వర ఆలయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చొరబడ్డారన్నారు.ఆలయంలోని వెండి కిరీటంతో పాటు కొన్ని వస్తువులను ఎత్తుకెళ్లారన్నారు.మంగళవారం ఉదయం చూసిన స్థానికులు ఆలయ పూజారి ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.కాగా చలోపేటలో వరుస దొంగతనాలు జరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## లింగగిరిలో గడ్డివాము దగ్ధం

చెన్నారావుపేట,నవంబర్ 26,ప్రభాతవార్త

మండలం లింగగిరి గ్రామంలో రైతు కర్కాల రాములు వ్యవసాయ క్షేత్రంలో నిల్వ ఉంచిన గడ్డివాము మంగళవారం దగ్ధమైనట్లు స్థానిక తెలిపారు ప్రమాదవశాత్తు మంటలు ఏర్పడి సుమారు ఐదు ఎకరాల మేర మంటలకు కాలిందన్నారు. ప్రమాదం ఏ కారణంగా జరిగిందో తెలియకపోయినా,ఒక్కసారిగా అంటుకున్న అగ్ని భారీ నష్టాన్ని మిగిల్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు.సుమారు 45,000రూపాయల వరకు నష్టం జరిగినట్లు రాములు కుటుంబం విలేకరులతో తెలిపింది.ఇప్పటికే రైతు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఈ ఘటన మరింత భారమైందని గ్రామస్తులు పేర్కొంటూ, ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా పిలుపులో భాగంగా బుధవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యకులు కోరబోయిన కుమారస్వామి,సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రధానంగా కేంద్ర ప్రభుత్వము ప్రజలను మతం మత్తులో ముంచి ప్రజల ఆస్తులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అంటకట్టుతున్నది.దీంతో దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి.దేశ సంపదలో నూటికి ఒక శాతంగా ఉన్న కోటీశ్వరుల చేతిలో 60 శాతం సంపద పోగు పడగా అట్టడుగున ఉన్న 50 శాతం ప్రజల చేతులలో నూటికి మూడు రూపాయలు మాత్రమే ఉన్నాయి. ఈ విధంగా పెరుగుతున్న తీవ్రమైన అసమానతలతో ప్రజలు తీవ్రమైన ఇక్కట్లపాలవుతున్నారు విద్యా వైద్యం రంగాలను ప్రైవేటు వ్యక్తులలో పెట్టడం కేంద్ర ప్రభుత్వం ఈ రంగాలకు రోజురోజుకు నిధులు తగ్గించడంతో ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలు దవాఖానాలు అసౌకర్యలతో కునారీలుతున్నాయి ఈ స్థితిలో ప్రజలకు సరైన సేవలు అందించలేకపోతున్న పరిస్థితి ఉంది దీనితో విద్యా వైద్య రంగాలలో ప్రైవేట్ రంగ సంస్థలు ప్రజల్ని తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయి ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చుకొని ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వము గత ఐదు సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను విరమించుకుంటున్నానని రాతపూర్వకంగా రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చినప్పటికీ మాటమీద నిలబడకుండా పరోక్షంగా అదేవిధానాలను అమలు చేస్తూ రైతాంగాన్ని దివాలా తీయిస్తు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చట్టం తేకుండా రైతాంగాన్ని దగా చేస్తున్నది కార్మికులకు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది ఈ లేబర్ కోడ్ లు అమలు చేసినట్టయితే కార్మికులు తీవ్రంగా ఇక్కట్ల పాలు అవుతారు కావున లేబర్ కోడులను విరమించుకొని కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి అసంఘటిత కార్మికులకు ప్రధానంగా భవననీర్మాణ కార్మికులకు తీసుకొచ్చిన బీమా రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇవ్వడంతో కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని క్రమక్రమంగా నీరుగారుస్తూ పనులపై అనేక ఆంక్షలు విధిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నీరుకారుస్తున్నది ఈ విధానాలకు వ్యతిరేకంగా సమస్త రంగాలలో ఉన్న ప్రజానీకాన్ని సంఘటిత పరిచి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, గడ్డమీదీ బాలకృష్ణ, కందికొండ రాజు, కత్తి కట్టయ్య, పెండ్యాల సారయ్య, బసికె మొగిలి, గోనె మల్లారెడ్డి, కలకోట అనిల్, బుర్రి ఆంజనేయులు, జినుకల చంద్రమోళి,కట్కూరి శ్రీనివాసరెడ్డి, సూరయ్య , బాబు, కమతం వెంకన్న, ఎండీ ఫరీదా, విజయ, నాగమణి, స్వప్న, సరిత, కార్తీక్, దాసరి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

దుగ్గొండి, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని గుడిమహేశ్వరం గ్రామంలో గత కొంత కాలంగా సోరియాసిస్ వ్యాధితో భాదపడుతున్న మాడిశెట్టి శేఖర్ ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సభ్యులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్,మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ,మండల సీనియర్ నాయకులు పుచ్చకాయలు బుచ్చిరెడ్డి,బండారి రమేష్,కొమ్మా లక్ష్మయ్య,కొత్తపెల్లి తిరుపతి,అజ్మీర తిరుపతి,రెముడాల దామోదర్ రెడ్డి,మట్ట స్వామి యాదవ్,శంకేసి రమేష్,రేవూరి వెంకట్ రెడ్డి,బండారి ప్రకాష్,ధారావత్ రాజు,కోట నరేష్,పర్లపెల్లి బాబు,పొన్నాల మైపాల్,అల్లాపురం ప్రదీప్,కొలుగూరి సుమంత్,మరియు గ్రామ నాయకులు కూరతోట ఉప్పలయ్య,పుప్పాల చంద్రయ్య, రాంబాబు, కూరతోట చేరాలు,రమేష్,కస్తూరి మల్లయ్య,మాడిశెట్టి నాగరాజు,కస్తూరి నరేష్, సమ్మయ్య,ఈర్ల మొగిలి,పుప్పాల సారయ్య,అడప రాజు,తదితరులు పాల్గొన్నారు.



# అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను, నాయకులను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టుకుని గెలిపించుకుని రావాలని పార్టీ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్ళపల్లి, గణపురం మండలాల్లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని, వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడైనా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఆ అభ్యర్థి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.



## రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ విలువలు పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప గ్రంథమని, రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ విలువలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజ్యాంగ పీఠికను చదివి, భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్‌కుమార్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్‌కుమార్ డీఎం, సీఎస్‌సీ రాములు, యూడీఆర్ఐ అధికారులతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గాంధీనగర్, బుద్దారం, గణపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల అధికారి ఇంచార్జీలను ఉద్దేశించి మాట్లాడుతూ..ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే సంబంధిత బియ్యపు మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని, కేంద్రాలలో తూకం, బిల్లింగ్, రవాణా ప్రక్రియలను పర్యవేక్షిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయిలో బాధ్యతతో పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఆర్ఐ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మొదటి విడత గ్రామపంచాయతీ

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మొదటి విడత నేటి నుండి 29 వరకు నామినేషన్ల స్వీకరణ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..27వ తేదీ ఉదయం 10:30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు 25 మంది 25 రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్‌లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామపంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారి విధులు చాలా కీలకమని ఎన్నికలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్.విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి , డిపిఓ శ్రీలత, ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## భూపాలపల్లి కమిషనర్ గా ఉదయ్

భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా కొయ్యడ ఉదయ్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ వన్ సాధించి భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా పోస్టింగ్ ఇవ్వగా బుధవారం బాధ్యతలను చేపట్టారు ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

## స్త్రీలపై హింసను అరికట్టడంలో సామూహిక బాధ్యత అవసరం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-"స్టాప్ వైలెన్స్ ఎగెనెస్ట్ ఉమెన్" పోస్టర్ ఆవిష్కరణ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని "స్టాప్ వైలెన్స్ ఎగెనెస్ట్ ఉమెన్" పోస్టర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 16 రోజుల అవగాహన కార్యక్రమం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు విజయవంతంగా నిర్వహించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. స్త్రీలపై హింసను అరికట్టడంలో సామూహిక బాధ్యత అవసరమని, ప్రతి గ్రామంలో, ప్రతి సంస్థలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి మల్లీశ్వరి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జ్ కో-ఆర్డినేటర్ క్రిష్ణ, మహిళా సాధికారత సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన

చిన్న గూడూరు,ప్రభాత వార్త,నవంబర్ 26.



చిన్న గూడూరు మండలంలోనీ మంగోరి గూడెం గ్రామంలో మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పోలీస్ కళాబృందం చేత మూఢనమ్మకాలు, సైబర్ నేరాలపై స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, చిన్నగూడూరు ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత గ్రామానికి ఐదు కోట్ల నిధుల కేటాయింపు

**-దాతృత్వం చాటుకున్న వెనిగళ్ల దంపతులు**

**బయ్యారం,నవంబర్26,(ప్రభాతవార్త):**

పుట్టిపెరిగిన గ్రామాన్ని, తల్లిదండ్రులను మరిచిపోతున్న ఈ రోజుల్లో తాను సొంత గ్రామానికి ఏదో చేయాలనే తపనతో గ్రామాభివృద్ధికి ఐదు కోట్లు కేటాయించి వెనిగళ్ల దంపతులు ఆనందప్రసాద్, కృష్ణకుమారిలు దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నారాయణ పురం గ్రామపంచాయతీకి చెందిన వెనిగళ్ల ఆనందప్రసాద్ తన బాల్యంలో కొత్తపేట, గంధంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్నత పాఠశాలలో పదోవతరగతి వరకు విద్యను అభ్యసించి హైద్రాబాద్‌లో స్థిరపడి సొంత గ్రామాభివృద్ధికి ఐదు కోట్ల నిదులు వెచ్చించారు.




సత్యనారాయణ గ్రామ సమీపంలో వెనిగల్ల ఆనంద్ ప్రసాద్ తన తండ్రి వెనిగళ్ల జగ్గయ్య జ్ఞాపకార్థం నాలుగు కోట్ల అరవై లక్షలతో భారీ ఎత్తున ఫంక్షన్ హాల్ నిర్మించి గ్రామానికి ఉపయోగపడేలా చేశారు. గతంలో గంధంపల్లి పంచాయతీ పరిధిలో రామాలయ పునర్నిర్మాణానికి 25లక్షల నిధులు వెచ్చించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఇలాంటి మహానీయులు గ్రామానికి ఒక్కరుంటే చాలని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గంధంపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సమావేశ వేదిక నిర్మాణానికి 25లక్షలను విరాళంగా ప్రకటించి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, పెండ్యాల శివయ్యల ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న వెనిగళ్ల ఆనంద ప్రసాద్, కృష్ణకుమారి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సురేష్, బాలరాజు, అన్నపూర్ణ, రామ్మూర్తి, రాఘుపతి, రవి, శ్రీను, సతీష్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాలకు ప్రహరిగోడ నిర్మించాలి

**గార్ల,నవంబర్26,(ప్రభాతవార్త):**




మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చుట్టూ ప్రహరిగోడ నిర్మించాలని ఎస్‌ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థులతో కలిసి కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలకు ప్రహరిగోడ లేకపోవడం వలన కళాశాల లోపలకు పశువులు, పందులు రావడంతో విద్యార్థుల చదువుకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కళాశాలకు ప్రహరిగోడ నిర్మించాలన్నారు. అదేవిధంగా దేశంలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక విద్యార్థిసంఘం ఎస్‌ఎఫ్ఐ అన్నారు. అనంతరం 17మందితో నూతన కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు కొర్ర పూజేష్, గాడిపల్లి వరుణ్‌తేజ్, మండల నాయకులు వసంత్‌కుమార్, గణేష్, మహేష్, నాయకులు దివ్య, అనూష, ఉష, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట

**గార్ల,నవంబర్26,(ప్రభాతవార్త):**



గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీ వేటవెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సన్నాయి మేళ తాళాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. హైద్రాబాద్‌కు చెందిన దాత పెండ్యాల సీతారామశాస్త్రీ విగ్రహాన్ని సమర్పించగా వేద పండితులు రామాయణం రామాచార్యుల బృందం వేదమంత్రాలతో ప్రత్యేక హోమం నిర్వహించి విగ్రహానికి గంగాజలంతో జలాభిషేకం చేశారు. పెండ్యాల సీతారామశాస్త్రి దంపతులు, మల్లం నరేందర్ దంపతులు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు పూజా కార్యక్రమంలో కూర్చొగా సన్నాయి మేళ తాళాలు, వేద మంత్రాల నడుమ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, మీనయ్య, రమేష్, అరుణ, భక్తులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు

**గార్ల,నవంబర్26,(ప్రభాతవార్త):**

మండలంలోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు ఆరోపించారు. బుధవారం బాధితులతో కలిసి సబ్‌స్టేషన్‌లో అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ అప్ అండ్ డౌన్ కావడం, ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు రావడం, తీగలు ఆనుకొని పెలడంతో ఇళ్లల్లో ఉన్న ఫ్రిజ్‌లు, కూలర్లు, టీవీలు పూర్తిగా కాలిపోయాయని దీనికి విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరామత్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగులు, శంకర్, ఉప్పలి, శ్రీను, రామకృష్ణ, సతీష్, రామా, ప్రవీణ్, ఉపేందర్, రజిత తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**మహబూబాబాద్ టౌన్,నవంబర్26,(ప్రభాతవార్త):**



మహబూబాబాద్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న మొహబ్బత్ జిల్లా బాలల వైజ్ఞానిక ప్రదర్శన నేటితో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఈఓ దక్షిణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ ప్రదర్శనలో పాల్గొనడం జరిగిందని, ఈ ప్రదర్శనలు వారిలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఉన్నాయని అన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించి విద్యార్థులందరు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఆయా విభాగాలలో మొదటిస్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ శ్రీరాములు, రామదాసు, ఎంఈవోలు యాదగిరి, దేవేంద్రచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంలో అంబేద్కర్‌స్థాయిని తగ్గించే కుట్ర

**మహబూబాబాద్ టౌన్,నవంబర్26,(ప్రభాతవార్త):**



భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని బుధవారం టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్‌లు మాట్లాడుతూ 1949నవంబర్26 భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్‌లో ఆమోదించారని, నాటి నుండి కొంతభాగం అమల్లోకి రావడం, మిగతా భాగం దేశ రిపబ్లిక్ అవతరించాక 1950జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా ఆచరిస్తూ బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు కొనసాగిస్తూ వచ్చిందన్నారు. 2014తర్వాత అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రచన కర్త బి.ఆర్ అంబేద్కర్ స్థాయిని తగ్గించే పనిలో పడిందన్నారు. ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఆదివాసీలను ఊచకోత కోస్తూ ఆదివాసి గిరిజనులకు దక్కాల్సిన సంపదను పెట్టుబడి గుత్తేదార్లు అదాని, అంబానిలకు దారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించగా నెలలు గడిచినా ఆమోదించకుండా బిజెపి కుట్రపన్నుతుందన్నారు. రాజ్యాంగం అమలు జరుగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ప్రజల హక్కులను కాపాడి అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**గార్ల,నవంబర్26,(ప్రభాతవార్త):**




ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రకటించాల్సిన పీఆర్సి, పెండింగ్ ఐదు డీఏలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావోస్తున్నా ఏ ఒక్క హామీ పరిష్కరించలేదన్నారు. పీఆర్సి ప్రకటిస్తామని, సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అందరు ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని, అన్ని గురుకులాలకు ఒకే డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేయాలని లేనియెడల భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి భద్రునాయక్, మండల ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలు

**బయ్యారం,నవంబర్26,(ప్రభాతవార్త):**



బయ్యారం మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో బుధవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి వేడుకలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో అర్చకులు సుదర్శన చార్యులు ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహిం చారు. ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి, సెక్రటరీ కఒ ల్లా వెంకటేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వరరావు, వైఎస్ రెడ్డి, తిరుపతిరావు, మాధవరావు, సత్తిబాబు, శ్రీనివాస్, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం రాజ్యాంగం

### ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్

భారత ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం రాజ్యాంగమని ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రాజ్యాంగ రచనలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కె. బాబు లు




మాట్లాడుతూ దేశానికి సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా వర్ధిల్లడానికి కారణం రాజ్యాంగమని, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ దేశ రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిన రోజును రాజ్యాంగం యొక్క రూపకల్పనను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని (సంవిధాన్ దివస్) జరుపుకుంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి పాత్ర అమోఘమని, ఆయన సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అనే విలువలను రాజ్యాంగంలో ప్రతిష్ఠించారని అన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచాలుగా మార్చారని, జీవించే హక్కు, చట్టం ముందు అందరూ సమానం, రక్షణ హక్కు, దోపిడీకి నిరోధించడం, మత స్వేచ్ఛ, అణగారిన వర్గాల రక్షణ, హక్కులకు భంగం కలిగితే నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఆశ్రయించే హక్కును ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. నేటి ఆధునిక కాలంలో రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుని బాధ్యతని, ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు తన కర్తవ్యాలను కూడా గుర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే మనందరం రాజ్యాంగాన్ని గౌరవించాలని, దాని విలువలను మన జీవితంలో ఆచరించాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాజ్యాంగం పై అవగాహన పెంపొందించుకొని ప్రజలలో చైతన్యం తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిరాజ్, శ్రీనివాస్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్, బాబు అధ్యాపకేతర బృందం ప్రదీప్, గౌరీశంకర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొమురవెల్లి దేవస్థానం కమిటీ మెంబర్‌గా గొరిగెరవి

*రఘునాథపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గొరిగెరవిని కొమురవెల్లి దేవస్థానం కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన గొరిగి రవి మాట్లాడుతూ నా నియమాకానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరజోడు రాంబాబు, లింగాల జగదీష్ చంద్రరెడ్డి, కోళ్ల రవి గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

*పర్వతగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలని పర్వతగిరి డిప్యూటీ తహసిల్దార్ జి హారతికి వినతి పత్రం అందించారు. సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకోబు రైతుల సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జునులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో ఈరోజు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన



నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,130 సంవత్సరాల క్రితమే అమలులో ఉన్నటువంటి 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకురావడం వల్ల కార్మిక వర్గంపై ఆర్థికంగా సామాజికంగా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిందని కనీస వేతన చట్టాలను అమల్లోకి తీసుకొచ్చే పరిస్థితి లేదని సామాజిక చట్టాలైన పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని కోరుతున్నాము.రాష్ట్రంలో కార్మికుల హక్కుల పై ఈ విధానాల అమలు వలనతీవ్రమైన దాడి జరిగిందని కేంద్రలోని బిజెపి ప్రభుత్వం నయ ఉదారవాద విధానాలను 1991ప్రవేశపెట్టబడ్డాయని వెంటనే అమలు చేయడానికి పూనుకున్నదని పెట్టుబడిదారులు కాంట్రాక్టర్ల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకు ఈ నాలుగ లేబర్ కోర్సులు తెచ్చిందని భారత రాజ్యాంగాన్ని తక్షణమే కాపాడి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కనీస వేతనం 26,000 నిర్ణయించాలని సమాన పనికి సమాన వేత అమలు చేయాలని నెలకు ప్రతి కార్మికునికి 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు అసంఘటిత కార్మికులు వివిధ రంగాల కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్రంలో అమలు చేసిన 10 గంటల విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటలకు అమలు చేయాలని ప్రైవేటీకరణ విధానాన్ని ఆపాలని విద్యుత్ సవరణ బిల్లు 22 ఉపసంహరించుకోవాలని పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఉచిత విద్యకు ఉచిత ఆరోగ్యానిఅందరికీ గృహ నిర్మాణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకోబు, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్, జిపి యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, కెవిపిఎస్ మండల కన్వీనర్ పోడేటి దయాకర్, కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షుడు బానోత్ మోహన్, డెక్క కనుకయ్య, ఈదురు వెంకన్న, నరకుడు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో స్పోర్ట్స్ మీట్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

పిఎం శ్రీ మోడల్ స్కూల్ నందు బుధవారం పాఠశాల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ డా. జి. అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐహరికృష్ణ, కమలాపూర్ ప్రతాపగిరి శ్రీనివాస్, ఎంపియుపిఎస్ పంగిడిపల్లి, ఎస్ఏ తెలుగు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిఎం శ్రీ పథకంలో భాగంగా తమ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అండర్ – 14 విభాగంలో వేర్వురుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మంచి ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సమస్యత్మక ప్రాంతాలపై ద్రుష్టి పెట్టాలి : ఎస్పీ డా. శబరీష్

*నెల్లికుదురు/(ఇనుగుర్తి), నవంబర్ 26,ప్రభాతవా*

జిల్లా ఎస్పీ డా శబరీష్ మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు ,ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లను బుధవారం సందర్శించారు.సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి యూ.ఐ,పెండింగ్ కేసులు, మర్డర్ కేసులు, దొంగతనాలు



ఇతర వివరాలను నెల్లికుదురు ఎస్ఐ చిర్ర రమేష్ బాబు,ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ తో తెలుసుకున్నారు. స్థానిక సంస్థల నేపథ్యంలో మండలాల బౌగోలిక మ్యాప్, మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యత్మక గ్రామాల గురించి అడిగి



శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు.గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు. ఇనుగుర్తు సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగారు. కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ కాబట్టి ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహిస్తు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ద వాహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఇనుగుర్తి ఎస్.ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్ళలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి

### -- ఏఐఎస్ఎఫ్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, వార్షిక పరీక్షలు ఉన్నదున హాస్టల్ వార్డెన్ హాస్టల్ లో అందుబాటులో ఉండి స్టడీ అవర్స్ పెట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత రోజురోజుకు అధికమవడంతో అనేక మంది విద్యార్థులు చలిని తట్టుకోలేకపోతున్నారని, వేడి నీటి సౌకర్యం కల్పిస్తే బాగుంటుందన్నారు. సౌకర్యాలు తక్కువగా ఉన్న హాస్టల్లో అధికారులు సందర్శించి వాటిని బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, రామారపు నాని, శివారెడ్డి, భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్పీ

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవా**

క్రేసముద్రం, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ లను బుధవారం జిల్లా ఎస్పీ శబరిష్ సందర్శించారు. ఈ సందర్భంగాకేసముద్రం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నేరల గురించి, పలు కేసులు, ఇతర




వివరాలు ఎస్.ఐ క్రాంతి కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలన్నారు.సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు ఇనుగుర్తి సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ ద్వారా ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకుఅందుబాటులో ఉండాలని ఎస్సై కరుణాకర్ కు సూచించారు. సిబ్బందితో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు. పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఎస్పీ వెంట కేసముద్రం సీఐ సత్యనారాయణ ఉన్నారు.

## మహమూద్ పట్నం రిజర్వేషన్లు మార్చాలి

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవా**

మ్తండలంలోని మహమూద్ పట్నం గ్రామ సర్పంచ్ స్థానం రిజర్వేషన్లు నిబంధనలను పాటించ లేదని ఆ గ్రామానికి చెందిన మిట్టగడుపుల యాకూబ్, కాసోజు యాకాంతాచారి, సిలువేరు లింగయ్య, పోలు నాగయ్య, కాసోజు విజయ్ కుమార్, బద్దుల వెంకట మల్లు, పోలు నర్సయ్య, ముంజాల శ్రీనివాస్ అన్నారు. మహమూద్ పట్నం గ్రామపంచాయతీలో మొత్తం 576 ఓటర్లు ఉండగా ఇందులో 199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు, 13 మంది ఓసీలు, 7గురు ఎస్టీ ఓటర్లు ఉన్నారని, 2017లో ఈ గ్రామపంచాయతీ నుంచి తౌర్యతండా, భూక్యరాంతండాలు నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయని, 2019లో మహమూద్ పట్నం సర్పంచ్ స్థానం జనరల్ కు కేటాయించినట్లు తెలిపారు. తాజాగా ఇచ్చిన పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్లు తమ గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీ జనరల్ గా ప్రకటించారని, మూడు వార్డులు కూడా వారికే రిజర్వు చేశారని, వాస్తవానికి గ్రామంలో ఎస్టీ ఓటర్లు కేవలం రెండు కుటుంబాలకే చెందిన ఆరుగురు మాత్రమే ఉన్నారన్నారు. 2011 లోని ఎస్టి ఓటర్లను కలుపుకొని 1332 మంది ఓటర్లు ఉన్నట్లుగా భావిస్తూ మా గ్రామానికి ఎస్టీ రిజర్వ్ చేశారని ఆరోపించారు. తమ గ్రామంలో ఎన్నికలను వెంటనే నిలిపివేసి కులాల వారీగా ఓట్ల జాబితాను పరిశీలించి, రిజర్వేషన్లు పునర్ సమీక్షి ంచాలని డిమాండ్ చేశారు. అసంబద్ధంగా ఉన్న ఈ రిజర్వేషన్ పై తాము రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఎన్నికలను నిలిపివేయాలని తాము కోర్టును కోరినట్లు వివరించారు.

## నేడు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు

### మండలంలో 12 నామినేషన్ కేంద్రాలు

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

పంచాయతి ఎన్నికల మొదటి దశ పోలింగ్‌కు సంబంధించి ఈనెల 27 నుండి నామినేషన్ల స్వీకరణ పర్వం ప్రారంభం కానుండగా మండలంలో అందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేసారు. ఈ దిశగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం బుధవారం బిజీగా మారిపోయింది. మొత్తం మూడు దశల్లో పంచాయతి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించగా మొదటి దశలోనే గూడూరు మండలంలో పంచాయతి ఎన్నికలు జరగనున్నాయి. మండలంలోని 41 సర్పంచ్‌లు, 354 వార్డు సభ్యుల ఎన్నిక కొరకు డిసెంబర్ 11న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 30న నామినేషన్ల పరిశీలనతో పాటు అదే రోజు పోటీకి అర్హులైన అభ్యర్థుల ప్రకటన, డిసెంబర్ 1న అభ్యంతరాల స్వీకరణ, 2న అభ్యంతరాలపై చర్యలు, 3న పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు బరిలో ఉండే అభ్యర్థుల జాబితాలను వెల్లడిస్తారు. ఎన్నికల ప్రచారం తర్వాత డిసెంబర్ 11న పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి ఉంటుంది. అదేరోజు ఉపసర్పంచ్‌ల ఎన్నిక ప్రక్రియ కూడా కొనసాగనుంది. కాగా నామినేషన్ల స్వీకరణ కొరకు 12 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ సత్యనారాయణ తెలిపారు. అప్పరాజుపల్లి, జంగుతండా, దుబ్బగూడెం, దామరవంచ గ్రామపంచాయతీలకు అప్పరాజుపల్లి జిపిలో, తీగలవేణి, లక్ష్మీపురం, పాటిమీదితండా, గోవిందాపురం గ్రామాల వారికి తీగలవేణి జిపిలో, మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, ఊట్ల ,ఏపూరు గ్రామాల వారు మచ్చర్ల జిపిలో, బొల్లెపెల్లి, నాయకపల్లి, రాజన్‌పల్లి, చక్రుతండా పంచాయతీల వారు బొల్లెపెల్లి జిపిలో, గూడూరు గ్రామపంచాయతికి పోటీ చేసే వారు గూడూరు జిపిలో, లైన్‌తండా, మర్రిమిట్ట, కోబల్‌తండా గ్రామాల వారు మర్రిమిట్ట జిపిలో, బొద్దుగొండ, జగన్నాయకులగూడెం, కొల్లాపురం గ్రామాలవారు బొద్దుగొండ జిపిలో, మట్టెవాడ, ఎర్రకుంటతండా, శ్రీహనుమాన్‌తండా గ్రామాల వారు మట్టెవాడ జిపిలో, పొనుగోడు, పడమటితండా, రాములుతండా, చిర్రకుంటతండాల వారు పొనుగోడు జిపిలో, భూపతిపేట, చిన్నఎల్లాపురం, సీతానాగారం, వెంగంపేట గ్రామాల వారు భూపతిపేట జిపిలో, గుండెంగ, రాంసింగ్‌తండా, గన్యచకృతండా గ్రామాల వారు గుండెంగ జిపిలో, అయోధ్యాపురం, హరిశ్చంద్రుతండా, గాజులగట్టు, మదనాపురం గ్రామాలవారు అయోధ్యాపురం జిపిలో నామినేషన్లు దాఖలు చేసే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేసి సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. ఆయా గ్రామపంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీ ఓటర్ల జాబితాలను కూడా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలకు తరలించినట్లు ఎంపిడిఓ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు 12 మంది ఆర్‌ఓలు, ఒక ఎఆర్‌ఓను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ ఫీజుగా జనరల్ సర్పంచ్ అభ్యర్థులు రూ.2 వేలు, వార్డు సభ్యులు రూ.500లు చెల్లించాల్సి ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ, బిసి సర్పంచ్ అభ్యర్థులు రూ.1000, వార్డు సభ్యులు రూ.250లు చెల్లించాలని ఎంపిడిఓ తెలిపారు. ఇదిలా ఉండగా మంచి ముహూర్తాలు చూసుకొని అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున తొలిరోజు అంతగా నామినేషన్లు దాఖలు కాకపోవచ్చుని చెప్పుకుంటున్నారు.



## భూపతిపేటలో ఎన్నికల చెక్‌పోస్టు ఏర్పాటు

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

పంచాయతి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని భూపతిపేట వద్ద జాతీయ రహదారిపై పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసారు. గూడూరు సిఐ సూర్యప్రకాష్ బుధవారం ఈ చెక్‌పోస్టును ప్రారంభించి ఎస్ఐ గిరిధర్‌రెడ్డితో



కలిసి ఈ మార్గంలో వెళ్లే వాహనాలను తనిఖీ చేసారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనాలలో భారీ నగదు, బంగారం తరలింపుపై ఆంక్షలు విధించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ జాతీయ రహదారిపై అటు నర్సంపేట, ఇటు మహబూబాబాద్, మరోవైపు కొత్తగూడ మార్గాల్లో వెళ్లే వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయనున్నట్లు వారు తెలిపారు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించే వారు తమ వద్ద నగదు ఉంచుకోవద్దని కోరారు. ఇదిలా ఉండగా గ్రామాలలో వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎన్నికల నేపథ్యంలో గ్రూపుల్లో అనవసరమైన, వివాదాస్పదమైన, మతపరమైన, వ్యక్తిగతంగా ఇబ్బందులు కలిగించే విషయాలను ఫార్వర్డ్ చేయవద్దని, గ్రూప్ అడ్మిన్లుగా ఉన్న వారు వెంటనే వాటిని గుర్తించి తొలిగించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం వీరన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయమందించారు. మృతుడికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సారయ్య, రామన్న, శ్రీను, వెంకన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.






## వివేకవర్ధనిలో రాజ్యాంగ దినోత్సవం

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవా**

కేసముద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, ప్రతి భారత పౌరుడికి మార్గదర్శకమైన మహాగ్రంథమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక కర్తవ్యాలను చిన్నప్పటి నుంచే ఆచరణలో పెట్టాలని, వాటిని అనుసరించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో వసతుల లేమి పై ఆగ్రహం

**కొత్తగూడ, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు బుధవారం సందర్శించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో మొత్తం 240 మంది విద్యార్థులు చదువుతున్నారని, స్పోర్ట్స్ స్కూల్లో ముఖ్యంగా ఉండాల్సిన రన్నింగ్ అధ్వనంగా ఉందని రాళ్లు బయటికి వచ్చి గుంతలు పడి ట్రాక్ పక్కన ఉన్న కాలువ నీళ్లు ట్రాక్ పై వచ్చి బురద అవుతున్నదని ఆరోపించారు. గడ్డి మొలిచి ఇబ్బంది కరంగా ఉందని, విద్యార్థులకు సరైన టాయిలెట్స్, ఫ్యాన్స్ లేవని, కరెంట్ సమస్యలతో స్నానం చేయడానికి నీళ్లు సరిపోక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రౌండ్ లో ఉన్న స్టేజ్ దిమ్మలు పగిలి రాడ్స్ మొత్తం కూడా విరిగి కింద పడ్డాయని ఇలా అన్ని అధ్వనంగా ఉన్న కూడా అధికారులు పట్టించుకోకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అర్చరి, వాలీ బాల్, ఖోఖో గేమ్స్ ని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో ఏర్పాటు చేసి కోచ్ లను నియమించాలని డిమాండ్ చేశారు. అధికారులతో పాటు మంత్రి చొరవ తీసుకొని స్పోర్ట్స్ స్కూల్ లో సింతటిక్ ట్రాక్, గ్రౌండ్ చుట్టూ పెన్సింగ్,నూతన స్టేజ్ ఏర్పాటు చేయాలని టాయిలెట్స్ ని రిపేర్ చేసి కొత్త టాయిలెట్స్ మంజూరు చేయాలని, అదనంగా 2 బోర్లు ఏర్పాటు చేసి ఫాన్స్, కరెంటు సమస్యలు వేంటేనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ని అభివృద్ధి చేసి ట్రైబల్ స్టేట్ మీట్స్ నిర్వహించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పూనెం సందీప్ కుంజ నర్సింగ రావు,ఈసం వెంకన్న, ఇర్ప రవి



# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**మొదటి ఫేజ్‌లో జిల్లాలో నాలుగు మండలాల్లోని గ్రామపంచాయితీలకు ఎన్నికలు**

**నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు**

**ఓటర్లు ప్రశాంతంగా ఓటు హుక్కు వినియోగించునేలా ఎన్నికలు నిర్వహిస్తాం**

**ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 26: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన కలెక్టర్ రాహుల్‌శర్మ మొదటి దశ గ్రామపంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి మండలాల పరిధిలోని 82 గ్రామపంచాయితీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిదశ



ఎన్నికలు జరిగే గ్రామపంచాయితీలకు నేటి నుంచి ఈనెల 29వ తేది వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 3వ తేది వరకు నామినేషన్ల విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉందన్నారు. అదే రోజున పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 11వ తేదిన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11వ తేదిన మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపుచేపట్టేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని 248 గ్రామ పంచాయితీల్లో 2,102 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,02,147 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,47,388 మంది పురుషులు, 1,54,744 మంది మహిళలు, 15 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనకు గురికాకుండా పర్యవేక్షించేందుకు ఫ్లాయింగ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, మోడల్ కండెక్ట్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ల నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నియామవళి పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల ఇబ్బందులు పడకుండా మౌళికవసతులు కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనన ఫిర్యాధులు చేసేందుకు కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసేలా 9030632608 నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్‌శాఖ సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో 303 పోలింగ్‌బూత్‌లను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. 12 మండలాల్లో ఎన్నికలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రశాంతతను దెబ్బతీసేందుకు ఎవరు ప్రయత్నించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిబద్ధత కలిగిన వ్యక్తులను సర్పంచులుగా గెలిపించుకోవాలని సూచించారు. అభివృద్ధే ధ్యేయంగా ఎన్నికలు జరుగాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలోని రౌడీషీటర్లను ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని మిగిలిన వారిని త్వరలోనే బైండోవర్ చేస్తామన్నారు. ప్రెస్‌మీట్ అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బంధీగా ఎన్నికల విధులు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఎన్నికల నిర్వహణలో ప్రతీఒక్క అధికారి పాత్ర కీలకమైనదని, విధులు నిర్వహించే అధికారులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకి సంబందించి ఎంపీడీఓలు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలపైన శిక్షణ కార్యక్రమన్ని బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీఅంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలో మూడు విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికల విధులను ప్రతీఒక్కరు సజావుగా నిర్వహించాలన్నారు. మొదటి విడతలో చిల్పూర్, ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్‌ఘడ్, లింగాలఘనపూర్ 5మండలాలో రేపటి నుండి జరిగే నామినేషన్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలన్నారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉప సంహారణకి సంబందించిన ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు. జడ్పీ సీఈఓ మాధురిషా, డిఆర్డీఓ వసంత, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి డాక్టర్ శబరీష్, రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయితీలకు రెండవ సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, 14న రెండవ విడత, 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగనున్నట్లు తెలిపారు. నవంబర్ 27నుండి 29వరకు ప్రతిరోజు ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, పంచాయతీ ఎన్నికలకు సంబందిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్‌ల పరిశీలన నవంబర్ 30న సాయంత్రం 5గంటల వరకు పూర్తిచేసి చెల్లుబాటు అయిని అభ్యర్థుల జాబితాను ప్రకటించాలన్నారు. జాబితాపై అప్పిళ్ల కోసం డిసెంబర్ 1సాయంత్రం 5గంటల వరకు గడువు ఉంటుందని, 2న అప్పిళ్ళ పరిష్కరించాలని, 3న సాయంత్రం మూడు గంటల వరకు ఉపసంహరణ ఉంటుందని అదేరోజు పోటీచేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు. ప్రతి మండలానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏఈవో, ప్రతి జిల్లాకు స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో మీడియా సెల్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సమయంలో రైతులు పంట డబ్బులు తీసుకెళ్లే సమయంలో తప్పనిసరిగా రసీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జెడ్పిసిఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, దక్షిణమూర్తి, దామోదర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటీ నవంబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలిసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైనందున జిల్లాలోని 11 మండలాల్లోని 317 గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, 2754 వార్డు సభ్యుల ఎన్నికలకు 3 విడతల్లో ఈ నెల 27, 30 డిసెంబర్ 3 తేదీల్లో నామినేషన్ స్వీకరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలని శాంతియుత, స్వేచ్ఛాత్మక పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు సుమా రెడ్డి, ఉమారాణి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ఎంపిడివోలు, ఎంపిఓ లు పాల్గొన్నారు.

## కేయూ లో నవంబర్ 29న అందెశ్రీ యాదిసభ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో అందెశ్రీ ఆత్మీయులు అంద శ్రీ అభిమానులు నవంబర్ 29న కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో మధ్యాహ్నం రెండు గంటలకు అందెశ్రీ ఆదిసభ ఉంటుందని అంద శ్రీ అభిమానులు తెలుగు కవితియులు ఆత్మీయులు పాల్గొనాలని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య అజ్మీర సీతారాం నాయక్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ వి శ్రీనివాసరెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు



డాక్టర్ చిర్ర రాజు తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు మిట్టపల్లి సురేందర్ ఇతర ప్రముఖు లు కళాకారులు పాల్గొంటా రని వారు తెలిపారు. పత్రికా సమావేశంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ లింగయ్య డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.